ఓయూ ఏసీపీగా ఎస్.సైదయ్య



నవతెలంగాణ-ఓయూ

ఓయూ నూతన ఏసీపీగా సుందరి సైదయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ సీసీఎస్‌లో పనిచేస్తున్న ఆయన గతంలో యదాద్రి ఇన్‌స్పెక్టర్‌గా, చైతన్యపూరి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేశారు. ఓయూలో శాంతి భద్రతల పరిరక్షణకు సంరక్షణ కోసం కృషి చేస్తానని, విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు ఇస్తూ ఓయూలో ప్రశాంతత వాతావరణం కోసం పాటుపడతనన్నారు. శాంతిభద్రతల సంరక్షణ కోసం అందరూ కలిసి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరంసైదయ్యను సత్కరించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ పద్మారావును మర్యాద పూర్వకంగా కలిశారు.

అభివృద్ధి పనులకు చర్చ.. పలు కీలక నిర్ణయాలు ఆమోదం

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ బోర్డ్ పాలకమండ సాధారణ సమావేశం గురువారం బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ ఏ.సోమశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈవో మధుకర్‌నాయక్, బోర్డు నామినేటెడ్ సభ్యులు జె.రామకృష్ణ పాల్గొని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. రోడ్లు తాగునీరు ఆస్పత్రుల అభివృద్ధితో పాటు చేపట్టి ఇతర అభివృద్ధి పనులపై వాడి వేడిగా చర్చించారు. ప్రస్తుతం వర్షాకాలంలో చేపట్టి చర్యలపై కూడా చర్చించినట్టు తెలిపారు.

కేటీఆర్ ద్విచక్ర వాహనంపై టెస్ట్ రైడ్ చేయండి..!

హైదరాబాద్ రోడ్లను పరిశీలించండి

- భయంకరమైన జీవన పరిస్థితులు ఎదుర్కొంటున్న హైదరాబాద్ వాసులు
- సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

విశ్వనగరం అని చెప్పుకుంటున్న హైదరాబాద్ నగరంలోని రోడ్లపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఒకసారి ద్విచక్ర వాహనంపై టెస్ట్ రైడ్‌చేసి అధ్వానంగా మారిన రోడ్లను పరీక్షించి, తర్వాత నగరం గురించి చెప్పాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి గురువారంఒక ప్రకటనలో మంత్రిని ప్రశ్నించారు. హైదరాబాద్ మహానగరం సమ స్యలకు నిలయంగా మారిందని, ముఖ్యంగా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారిన రోడ్లు, నాలాల వరదలు, బస్తీలు, కాలనీలలో ఉప్పొంగుతున్న డ్రయినేజీలతో హైద రాబాద్ వాసులు భయంకరమైన జీవన పరిస్థితులు ఎదు ర్కుంటున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో సురక్షితమైన రోడ్లు ప్రాథమిక సౌకర్యాల కోసం ప్రజలు ఇప్పటికీ వేచి ఉండడం దారుణమన్నారు. టాక్స్‌ల రూపంలో ప్రజలు జీహెచ్‌ఎంసికి భారీ ఆదాయాన్ని అందిస్తున్న, దానికి ప్రతిఫలంగా మన కు దుమ్ము, గుం తలతో నిండిన రోడ్ల సౌకర్యం కల్పించడం దుర్మార్గమన్నా రు. పటిష్టమైన భూగర్భ డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో జీహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ వ్యవస్థ పుర్తిగా విఫలమైందని, నాలాల నిర్వహణలో జీహెచ్ ఎంసి అధికా రుల నిర్లక్ష్యం వల్ల నగరంలోని రోడ్లు వర్షపు, వరద నీరుతో వాగుల్లా, బురదమయంగా మారుతున్నా యని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవ్వడంతో పాటు గాయాలు, ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. యుద్ధప్రాతి పదికన నాలాలలో పుడీక తీయి ంచాలని, చాలా చోట్ల ఓపెన్ మ్యాన్ హెూల్ ఉన్నాయని, వాటిపై వెంటనే కప్పులు ఏర్పాటు చేయాలని అలాగే తవ్విన రోడ్ల పునరుద్ధరణ చేసి అధిక సాంద్రత గల సురక్షితమైన సిమెంట్ రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. హైదరా బాద్ పౌరుల ప్రాథమిక హక్కు లకు భంగం కలిగిస్తే ఉరుకునేది లేదని, వారి హక్కుల రక్షణకై సీపీఐ ఉద్యమి స్తుందని ఆమె హెచ్చరించా రు. వర్షంలో అవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటకు రావద్దని ప్రభుత్వ అధికారుల హెచ్చరికలను పాటిస్తూ ఉపాధికి వెళ్లలేక ఇంట్లోనే ఉంటున్న దినసరి కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

వసతి గృహాలలో ఊడిపడ్డ పెచ్చులు

- భయబ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉస్మానియా యూనివర్సిటీలోని పలు హాస్టళ్లు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడ్డాయి. కురుస్తున్న వర్షాలకు గురువారం ఎన్‌ఆర్‌ఎస్‌హెచ్ వసతి గృహంలో హాస్టల్‌లో బాత్రూం పైకప్పు పెచ్చులు ఊడికింద పడిన ఘటనలు ఓయూ పరిధిలో చోటు చేసుకున్నాయి. దీంతో విద్యార్థులు భయబ్రాంతులకు గురవు తున్నారు. ఓయూ అధికారులు నిర్లక్ష్యమే దీనికి కారణమని, మరమ్మతులు చేయించలేక పోవడం వల్ల ఇటువంటి ఇబ్బ ందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు మండిపడు తు న్నారు. పరిశోధక విద్యార్థులు భవనంపై కప్పు నుండి నీరు కురుస్తుందని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకో వడంలేదని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరోపి స్తు న్నారు. బుధవారం విద్యార్థులు కురుస్తున్న నీటిలోనే అన్నం తిం టూ నిరసన తెలిపారు. అదే హాస్టల్లో పలుచోట్ల పైక ప్పు పెచ్చులు ఊడిపడడంతో పాటు ఓ బాత్రూంపై కప్పు పెచ్చులు ఉడిపడ్డాయి. వర్సిటీ పరిశోధక విద్యార్థి, ఏఐఎస్ ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ ఓయూలో సమ స్యల గుప్పిట్లో బతకాల్సి వస్తుందని, పరిశోధక విద్యార్థులు ఉంటున్న హాస్టల్ పరిస్థితే ఇలా ఉంటే మిగితా వాటి పరిస్తి అర్థం చేసుకోవచ్చున్నారు. వర్సిటీ అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వం నియంత వైఖరి ఓయూ మను గడను దెబ్బ తీస్తు ందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, కేటీఆర్‌లు ఓయూను సందర్శించాలన్నారు. ఉద్దేశ పూర్వకం గానే ప్రభుత్వ ప్రయివేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ, ప్రభుత్వ యూనివర్సిటీని దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు.

పద్మశాలీలకు సీట్ల కేటాయింపులో సముచిత స్థానం కల్పించాలి



- రాష్ట్ర పద్మశాలిసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామశ్రీనివాస్
- 13న కోరుట్లలో పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభ

నవతెలంగాణ-ముషీరాబాద్

రాబోయే ఎన్నికల్లో పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు సీట్ల కేటాయింపులో సముచితస్థానం కేటాయిం చాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామశ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం భోలకపూర్ డివిజన్ పద్మశాలికాలనీలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గం పద్మశాలీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 13న కొరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామశ్రీనివాస్ మాట్లాడుతూ... రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ 10 అసెంబ్లీ స్థానాలు, పార్లమెంటులో మూడు స్థానాలు, కౌన్సిల్లో 5స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉన్నప్పుడే తమ న్యాయమైన హక్కులను సాధించుకోవచ్చని సూచించారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ రమేష్, పద్మశాలిసంఘం అధ్యక్షులు బింగి నవీన్, కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, సంఘం సీనియర్నాయకులు సంగిశెట్టి రాజుకు మార్, నేత శ్రీనివాస్, గుర్రం శంకర్, గంజి శ్రీనివాస్, రాజుకుమార్, రాపోలు రమేష్, శ్రీధర్రాజు, గణేష్ పాల్గొన్నారు.

త్వరలో చెరువు అభివృద్ధి పనులు

- నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ వెల్లడి



నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరిలోని చెరువును రూ.3.50 కోట్ల రూపాయలు ఖర్చులతో ఆధు నీకరించి సుందరీకరించినట్టు బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ వెల్లడించారు. పాలకమండలి సమావేశం అనంతరం ఆయన తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. చెరువు అభివృద్ధి కాకపోవటం వల్ల వచ్చే సమస్యలను అనేక మార్లు కేంద్రానికి సంబంధించిన అధికారులకు వినతి పత్రాలు ఫిర్యాదు చేశారు. 6వ వార్డులో అక్రమ కట్టడాలకు నోటీసులు ఇచ్చామని, వాటిని కూల్చి వేసేం దు కు అధికారులు నిబంధనలను అమలు జరుపుతు న్నారని వెల్లడించారు. ము ఖ్యంగా డ్రయినేజీ వ్యవస్థ కంటోన్మెంట్లో ఆధునికరించేందుకు వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా తాము నిర్ణయాలు అమలు జరుపుతున్నామన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన టీపీటీ బకాయిలను కోరుతున్నప్పటికీ ప్రభుత్వం చెల్లించటం లేదని మొండి వైఖరితో వ్యవహ రిస్తుందన్నారు. ప్రభుత్వం కంటోన్మెంట్‌పై వివక్ష చూపకుండా ఇవ్వవలసిన బకాయిలను మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ప్రభుత్వ ప్రతినిధులు, పాలకులు ఎక్కడ?



- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వ ప్రతినిధులు, పాలకులు ఎక్కడున్నారని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఓల్డ్ సిబిబి కోటర్స్ స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన ఆమె మాట్లాడుతూ గత వారం నుండి కురుస్తున్న వర్షానికి ఒక మీటరు ఎత్తునా మురుగునీరు కాలనీలో చేరి స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువేయడం విమర్శించారు. ఫోన్లో జీహెచ్‌ఎంసి డిఆర్‌ఎఫ్ అధికారులతో మాట్లాడి 3మోటర్లు ఏర్పాటు చేయించి నీళ్లను పంపింగ్ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విరిగిన భారీ వృక్షం

తెగిపడ్డ విద్యుత్ తీగలు

తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-ముషీరాబాద్

పద్మశాలికాలనీలో గురువారం కురుస్తున్న వర్షాలకు ఉదయం భారీ వృక్షం వేర్లతో సహా విరిగి విద్యుత్ తీగలపై పడింది. ఆ సమయంలో అటుగా ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ తీగలు తెగి రోడ్డుపై వేళాడుతుండడంతో స్థానికులు భయబ్రాంతులకు గురయ్యారు. సమాచారం మేరకు జీహెచ్‌ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకున్న డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమస్యను పరిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు తెగిపడ్డ విద్యుత్ తీగలను సరిచేశారు. విద్యుత్ తీగలు తెగిపోవడం వల్ల తెల్లవారు జాము 6గంటల నుంచి మధ్యాహ్నం 3.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి

- డిప్యూటీ డాక్టర్ మంజునాథ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కేంద్రీయ విద్యాల యంలో విద్యార్థులను ఉన్నత ప్రమాణాలతో ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తు న్నట్లు డిప్యూటీ కమిషనర్ డాక్టర్.మంజు నాథ్ తెలిపారు. మూడేండ్ల జాతీయ విద్యా విధానం-2020లో విజయాలను తెలిపేందుకు గురువారం కేంద్రీయ విద్యా లయ సంఘట హైదరాబాద్ రీజియన్, పికెట్ కేంద్రీయ విద్యాలయంలో మీడి యా సమావేశం నిర్వహించారు. రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ విద్యా విధానం ప్రవేశపెట్టి మూడు సంవత్సరాలు పూర్తయ్యిందని, చిన్నపిల్లల నుంచి అప్పర్ ప్రైమరీస్కూల్ వరకు ఇంటర్ వరకు విద్యార్థులను ఉన్నత విద్యారంగంలో జాతీయ విద్యా విధానం రూపొందించామని, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధి స్తున్నామన్నారు. వృత్తివిద్య డిస్టెన్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ తదితరాం శాలలో నూతన విద్యార్థులకు విద్యా ప్రమాణాలు నేటి ఆధునిక సమాజానికి దీటుగా వెళ్లేవిధా నాన్ని వివరించారు. హైదరాబాద్, డైరెక్టర్ ఏ అనిల్ కుమార్, విద్యాశాఖాధి కారి విజయ కుమారి, సునీత రావు, సీబీఎస్‌ఈ, సిటీ సీబీఎస్‌ఈ సిటీ కోఆరి నేటర్, సునీతరావు, ఆర్మీపబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్చనరావు పాల్గొన్నారు.

ఇందిరమ్మ నగర్‌లో పర్యటించిన నాగేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాష్ట్రంలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న దంచికొడుతున్నాయి. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 2వ వార్డు, ఇందిరమ్మనగర్ శ్రీలంకబస్తీలు జలమయమయ్యాయి. ఆ ప్రాంతాలను గురువారం రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నాగేష్ పర్యటించారు. ఇళ్లలో నీరు చేరిన బాధితులను పరామర్శించారు. బస్తిల్లో నిలిచిన వర్షపు నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశించారు. వర్షాలు తగు ముఖం పట్టే వరక ఆ బస్తీల్లో నివసించేవారిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందు కు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే చెత్తచెదారులతో ఉన్న కలవట్లను కూడా సిబ్బందితో శుభ్రంచేయించారు. అధికారులు ప్రజలకు అందిబాటులో ఉండాలన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని విస్మరించిన ప్రభుత్వం

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ



నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయిం బర్స్‌మెంట్ పథకాన్ని నీరు కారుస్తుం దని, ఆ పథకాన్ని విస్మరించిందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వేముల రామకృష్ణ అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ పీజీ కోర్సులు చదివే విద్యార్థు లకి పూర్తి ఫీజు రీయిం బర్స్‌మెంట్ చెల్లించాలి అని డిమాండ్ చేస్తూ విద్యా నగర్ బీసీ భవన్‌లో బీసీ విద్యార్థి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వేముల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం కేవలం ఐఐటీ, ఐఐఎం చదివే బీసీ విద్యార్థులకు మాత్రమే పూర్తి ఫీజులు చెల్లిస్తామని ప్రకటించడం సరైన వైఖరి కాదన్నారు. గత మూడు సంవత్సరాలుగా రూ.5000 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయా లన్నా రు. ఈ పథకాన్ని నీరుగారుస్తు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారన్నారు. బీసీ కాలేజ్, గురుకుల హాస్టల్స్‌కు ఒక్క సొంత భవనం కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెంకట్, మల్లేష్, భాస్కర్, వినోద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్లు ఎక్కడ?

- డా.సి.రోహిన్‌రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో గత నాలుగైదు రోజు లుగా వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో పలు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమం అయ్యాయని, కొన్ని ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నా యని ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు డా.సిరోహిన్‌రెడ్డి అన్నారు. గురువారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్‌నగర్ డివిజన్‌లో స్ట్రీట్ నంబర్ 14లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రయినేజ్ నీళ్ల రహదారులపై, రోడ్లపైన నిలిచిపోయి ప్రజలు తీవ్ర మైన అవస్థలు పడుతు న్నారని, అధికారులుగాని స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక బీజేపీ కార్పొరేటర్, అలాగే మేయర్ పర్యటించక పోవడం దారుణమని ఇది బీఆర్‌ఎస్ పాలనకు నిదర్శ నమని ఎద్దేవా చేశారు. జీహెచ్‌ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ మురు గు నీరు డ్రయినేజీ పనులకు చర్యలు చేపట్టే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. తక్షణ ఆర్థిక సహాయం అందించి వారికి నిత్యా వసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ పర్యటనలో హిమాయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు నయీం, బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు గొల్ల్యల రాజు, సోమాజి గూడ డివిజన్ అధ్యక్షులు నరేష్, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమే ష్, ముఖ్య నాయకులు దిలీప్ రాజ్ కుమార్, బైండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాన్ కుమార్ కుటుంబాన్ని యూనివర్సిటీ అధికారులు ఆదుకోవాలి

- అధ్యక్షులు, ఓయూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ యూనియన్ (సీఐటీయూ) టి.మహేందర్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ సి బ్లాక్‌లో హాస్టల్లో కిచెన్‌మేన్‌గా పని చేస్తున్న ఓయూ ఔట్ సోర్సింగ్ వర్కర్ జాన్‌కుమార్(35) ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన వారం రోజుల క్రితం లాలపేట బ్రిడ్జిపై వస్తూ ప్రమాదవ శాత్తు తలకు గాయమైంది. పలు ఆస్పత్రులలో చికిత్సలు చేయించుకున్నాడు. అనంతరం గురువారం గాంధీ ఆస్పత్రిలో శ్వాసకోశా సమస్యల వల్ల చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి కన్ను మూశారు. ఓయూలో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిం చుకునే జాన్‌కుమార్ లేకపోవడంతో కుటుంబం రోడ్డు మీద పడే ప్రమాదం ఉందని, వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించి, ఆ కుటుంబాన్ని ఆదు కోవాలని ఓయూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ యూనియన్ (సీఐటీయూ) అధ్య క్షులు, టి.మ హేం దర్ అన్నారు. గాంధీ ఆస్పత్రిలో జాన్ భౌతికాయాన్ని సంద ర్శించి, అంత్యక్రియల నిమిత్తం నగదు అందజేశారు. యూని యన్ జనరల్ సెక్రెటరీ సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీను, నాగరాజు, నరేష్, సహాయ కార్యదర్శులు శివ, లక్ష్మణ్, రాజు, పాల్గొన్నారు.

పేలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

- గోల్నాక కార్ఖానా గల్లీలో ఘటన
- గంటల తరబడి నిలిచిన కరెంట్ సరఫరా
- సంఘటన స్థలాన్ని సందర్శించిన కార్పొరేటర్ అమృత



నవతెలంగాణ-అంబర్‌పేట

భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఒత్తిడి పెరిగి ఒక్కసారిగా పేలిపోయిన ఘటన నల్లకుంట డివిజన్‌లోని గోల్నాక కూరగాయల మార్కెట్ కార్ఖానా గల్లీలో జరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కార్ఖానా గల్లీలోని గత కొంతకాలంగా కరెంటు సమస్యలు తలెత్తుతున్నాయని, అదే విధంగా గురువారం వర్షం కురుస్తున్న సమయంలో మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఈ ప్రాంతంలో కరెంటు సరఫరా నిలిచిపోయిందన్నారు. దీంతో స్థానికులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదుతో సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్‌కు తాత్కాలిక మరమ్మతులు చేసి కరెంట్ సరఫరాను పునరుద్ధరిం చారు. సిబ్బంది మరమ్మతులు చేసి వెళ్లిపోయిన అనంతరం ఒక్కసారిగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పేలిపోయింది. ఈ మేరకు సమాచారం అనంతరం కార్పొరేటర్ వై.అమృత సంఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. విద్యుత్ సిబ్బంది కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకువచ్చి బిగించి కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని విద్యుత్ సమస్యలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, కనీసం పాత ఇనుప స్తంభాలు మార్చమని చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ కేపాసిటీ మార్చమని చెప్పినా అధికారులు 315 కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్‌ని ఏర్పాటు చేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు తెలిపారు. కార్పొరేటర్ వెంట బీజేపీ నాయకులు కేజే బాబు, గోపి, కిషన్, కోమటి శీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి



- ఎమ్మెల్యే ముఠాగోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయమే లక్ష్యంగా కార్య కర్తలు నాయకులు అంకిత భావంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. గురువారం పార్శిగుట్టలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్ లో ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి, ఓటర్ నమోదు విజయవంతానికి కృషిచేసిన ఆకుల అరుణ్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను ఆకుల అరుణ్ కుమార్ సన్మానించి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని, నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకున్న లబ్దిదారు లను కలిసి పార్టీకి మద్దతుగా నిలవాలని కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహా, సీనియర్ నాయకుడు టి. సోమన్, ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింగ్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్రెడ్డి, నాయకులు శివముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, శ్రీధరాచారి, తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారికి అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా వ్యక్తిగతంగా సహాయ సహకారాలు ఉంటా యని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బా పునగర్, ఓవైసీ నగర్,సి బ్లాక్, పటేల్ నగర్ ప్రేమ్‌నగర్‌లో జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి నాలా పరీవాహక ప్రాంతంలో పర్యటించి నాలాలో వరద నీరు సాఫీగా వెళ్లే విధంగా చర్యలు నాలాలో ఉన్న చెత్తని మట్టికుప్పలను తీ యించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలు పడడంతో ఇదే బాపునగర్, సిబ్లాక్, ప్రేమ్ నగర్, పటేల్ నగర్‌లో నడుములోతు నీళ్లలో ప్రజలు పడ్డ అవస్థలను చూసినట్లు ఆమె తెలిపారు. నాలా పరీవాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు పూడికతీత పనులు చేయిస్తూ ఎమ్మెల్యే సహకారంతో నాలా వెడల్పు పనులను చేయిం చడం జరుగుతుందన్నారు. వర్షాలు తగ్గేవరకు డివిజన్ ప్రజలకు వర్షాల వల్ల ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే తనకు సమాచారం అందించవలసిందిగా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏ సిబ్బంది పాష,శ్రీనివాస్,రేఖ, బీఆర్ఎస్ నాయకులు పాక నర్సింగ్ గంగపుత్ర,వంజరి నాగరాజు, హైమద్, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

హత్యాయత్నం చేసిన ముగ్గురికి జైలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పాతకక్షలతో హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురు నిందితులకు రంగారెడ్డి జిల్లాకోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. గురువారం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వనికుమార్, ఇన్‌స్పెక్టర్ ఏ.వీ.రంగాచారి తెలిపిన వివరాల మేరకు సెప్టెంబర్ 8, 2020లో మొహినాబాద్ మండల్, నాగిరెడ్డిగూడెంకు చెందిన బంటు సంతోష్, బంటు అరవింద్, బంటు శ్రీధర్ కలిసి స్థానికంగా నివాసముండే ఉప్పరి సుమన్‌ను చితకబాదారు. అడ్డుగా వచ్చిన సుమన్ సోదరుడు వినోద్‌పై సైతం దాడిచేశారు. పాత కక్షల నేపథ్యంలో ఇద్దరిపై దాడిచేయడంతో తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. బాధితులు మొహినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసుమోదైంది. ఇన్‌స్పెక్టర్ ఆదేశాలతో విచారణ చేపట్టిన ఎస్ఐ జగదీశ్వర్ పక్కాగా సాక్ష్యాలను సేకరించి కోర్టులో సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన రంగారెడ్డి జిల్లా అదనపు ప్రిన్సిపల్ సీనియర్ కోర్టు న్యాయమూర్తి పీ.అంజనే యులు.. ముగ్గురు నిందితులకు వేర్వేరుగా ఏడాది జైలుశిక్షతోపాటు రూ.1000ల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

పాఠశాల అభివృద్ధికి, సమగ్ర మూల్యాంకనానికి 'శాలాసిద్ధి'

డీఈవో రోహిణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

శాలాసిద్ధి కార్యక్రమం పాఠశాల అభివృద్ధికి, సమగ్ర మూల్యాంకనానికి ఉపయోగపడుతుందని హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి తెలిపారు. గురువారం బాగ్ లింగంపల్లి నృపతుంగ ఉన్నత పాఠశాలలో శాలాసిద్ధిపై జరిగిన రెండు రోజుల వర్క్‌షాప్‌కు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పాఠశాల వివరాలు, గణాంకాలు సరైన రీతిలో నమోదు చేయాల్సిన అవశ్యకత గురించి తెలియజేశారు. ఉపాధ్యాయులందరూ అత్యంత ప్రతిభావంతులను, ఉన్న వనరులను ఉపయోగించుకుని బోధన అభ్యాసన కార్యక్రమాన్ని ఫలవంతం చేయాలన్నారు. వర్షాలను లెక్కచేయకుండా ఉపాధ్యాయుల శిక్షణకు హాజరైనందుకు అందరిన్నీ ఆమె అభినందించారు. త్వరలో ఉపాధ్యాయులందరికి మండలస్థాయిలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులు ఉంటాయని, అందరికి మాడ్యుల్స్ అందజేస్తామని డీఈవో వివరించారు.

ఈఎఫ్ఐ ఫౌండేషన్ సలహా బోర్డు మెంబర్‌గా కరుణ గోపాల్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈఎఫ్ఐ ఫౌండేషన్ సలహా బోర్డు మెంబర్‌గా ప్రముఖ అంతర్జాతీయ థాట్ లీడర్ కరుణ గోపాల్ నియమితులయ్యారని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మిమి బింద్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గర్భాశయపు లోపలి మ్యూకస్ పొరను ఎండోమెట్రియం అంటారని, ఇది మహిళల ఋతుచక్రంకు సంబంధించిందని ఆమె తెలిపారు. స్త్రీలలో 10శాతం మందికి ఉండే ఈ సమస్య గురించి ఇప్పటి వరకు పరిశోధనలు జరగలేదన్నారు. ఈ సమస్యపై డాక్టర్లకు అవగాహన లేదన్నారు. కీ నోట్ స్పీకర్, బీజేపీ జాతీయ మహిళా విధానాల పరిశోధనా ఇంచార్జ్ కరుణ గోపాల్ సేవలు తమ ఫౌండేషన్‌కు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఋతు సంబం ధమైన మహిళల సమస్యల పరిష్కారానికి ఆమె కృషి చేస్తారని మిమి బింద్రా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈఎఫ్ఐ అడ్వైజరీ బోర్డులో ఉండడం తనకు ఎంతో సంతోషకరమన్నా రు. ఈఎఫ్ఐపై ప్రజలకు అవగాహన కల్పిస్తానని, నివారణకు పరిశోధనలను విస్తృతం చేసేందుకు తన ఆలోచనలను పంచుకుంటానని కరుణ గోపాల్ తెలిపారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాల్లోని ఈస్ట్ ఆనంద్ బా గ్ డివిజన్ పరిధిలో షిరిడి నగర్, యస్ఎం డీసీ కాలని ముంపు ప్రాంతాల్లో కార్పొ రేటర్ పై ప్రేమ్ కుమార్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీ కాంత్, నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారా యణ, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.



నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నవతెలంగాన-సిటీబ్యూరో

ప్రస్తుతం అకాల వర్షాల వలన నెలకొన్న అత్యవసర పరిస్థితుల దృష్ట్యా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ గురువారం నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్, అవుట్ పేషెంట్, పరీక్షల నిర్వహణ, వ్యాక్సిన్, మందులు , ఫ్లూయిడ్స్, యాంటి స్నేక్ , యాంటీ రాబీస్ ఇంజెక్షన్ నిలువలను తనిఖీ చేశారు. అంటు, సీజనల్ వ్యాధులు ప్రబలించకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, ఇతర సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. లోతట్టు ప్రాంతంలో నివసించే వారికి ఎమర్జెన్సీ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు.



సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ముట్టడిస్తాం



నవతెలంగాన-సిటీబ్యూరో

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు 23 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడం లేదన్నా వెంటనే సమస్యలను పరిష్కారం చేయకపోతే చలో హైదరాబాదు చేపడుతామని హెచ్చరించారు. కార్మికులకు పిఆర్సి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల ఒకటో తారీకు జీతం ఇవ్వాలని కోరారు. సిఐటియు మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. దళితులైన కార్మికులను జీతాలు ఇవ్వకుండా వేధించడం న్యాయమైన అని ప్రశ్నించారు. వెంటనే వారికి రావాల్సిన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో గ్రామ పంచాయతీ కార్మిక యూనియన్ జిల్లా నాయకులు సుధాకర్, రవి, కృష్ణ, శ్రీనివాస్ గిరిబాబు, ఎల్లమ్మ, సీఐటీయు నాయకులు కిష్టప్ప, ఉన్నికృష్ణ, పప్పు, 400 మంది కార్మికులకు పాల్గొన్నారు.



కూలిన పార్క్ ప్రహారీని నిర్మించాలి

- మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భారీ వర్షాలకు కూలిన పార్క్ ప్రహరీ గోడను త్వరలోనే నిర్మించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అధికారులకు సూచించారు. గురువారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయనగర్ రోడ్ నెంబర్ 5లో గల పార్క్ ప్రహరీ గోడ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కూలడంతో ఘటనా స్థలాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, పాండు గౌడ్, సబ్బు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్, ఎలక్ట్రికల్ లైన్ మాన్ సప్పిడి సురేష్, అశుతోష్ రెసిడెన్సీ వాసులు వెంకట్ కుమార్, హరికృష్ణ , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాన-సిటీబ్యూరో

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నిర్వహిస్తున్న పాఠశాల, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల భర్తీకి గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేసేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల, కళాశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ కె.రాజిని, జిల్లా కో-ఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. షామిర్ పేట్ పాఠశాల, కళాశాలలో జెఎల్-ఇంగ్లీష్, కెమిస్ట్రీ, పిజిటి-ఇంగ్లీష్, స్కూల్ స్టడీస్ మేడ్చల్ పాఠశాల, కళాశాలలో, టిజిటి- సోషల్ స్టడీస్ ఉప్పల్ పాఠశాల, కళాశాలలో, పిజిటి-ఫిజికల్ సైన్స్ మల్కాజ్ గిరి పాఠశాల, కళాశాలలో టిజిటి-మాథ్స్, బయో సైన్స్, పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ చేయడంతో పాటు బి.ఎడ్ చేసిన అభ్య ర్థులు ధ్రువీకరణ పత్రాలు, దరఖాస్తు ఫారంలతో ఈ నెల 31న ఉదయం 11 గంటలకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ఉప్పల్, ఎట్ కైట్ ఇంజనీరింగ్ కళాశాల, ఎదులాబాద్ ఘట్కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో డెమోకు హాజరుకావాలని తెలిపారు.

కార్మికులకు ఆర్థిక సాయం, ఉచిత బియ్యం ఇవ్వాలి



- ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పది రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి జగద్గిరిగుట్ట, షాపూర్ నగర్, చింతల్, సూరారం, గండి మైసమ్మ ప్రాంతాలలోని అడ్డమీది, దినసరి కూలీలకు, భవనిర్మాణ కార్మికులకు ఉపాధి లేక పూట గడవని పరిస్థితి ఉందని ప్రభుత్వం తక్షణమే పేద మధ్యతరగతి కార్మికులను గుర్తించి రూ.ఐదు వేల తోపాటు ఉచిత బియ్యం ఇవ్వాలని ఐఎస్ టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని వివిధ అడ్డ కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని స్థానిక కుత్బుల్లాపూర్ మండల తహసిల్దార్ సంజీవరావు తెలియ జేసి కార్మికులను ఆదుకునే విధంగా ప్రయత్ని స్తామని తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడా వరమ్మ , భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చంద్రయ్య, బండి యాదగిరి, ఆరోగ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దీన దయాళ్ నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్‌లో గురువారం కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ పర్యటించారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులను కార్పొరేటర్ పరామర్శించారు. కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి కాక పోవడంతో మూడు సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బందులను పడుతున్నామని వాళ్లు చెప్పారు. ఇంకా బాక్స్ డ్రైన్ పనులు పూర్తి చేయకపోతే తమకు చావే శరణ్యమని తమ గోడు కార్పొరేటర్‌కు చెప్పుకున్నారు. ఇప్పటికే చాలామంది ఇండ్లు ఖాళీ చేసి వెళ్లి పోయారని, మిగిలిన వాళ్ళు వర్షం వస్తే సెకండ్ ఫ్లోర్‌కి షిఫ్ట్ అవుతామని వాపోయారు. ప్రతి వర్షానికి జరిగే పని అని, పైగా వారం రోజులుగా కురుస్తు న్న వర్షాలకి ఇంటి ముందు డ్రయినేజీ వాటర్ ఉంటే తిండి కూడా సహించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తమ కాలనీలో రోడ్లు, డ్రయినేజీ పనులు కావడం లేదని, మాపైన రాజకీయపరంగా, అధికారులు కూడా కక్ష సాధిస్తున్నారని చెప్పుకొచ్చారు. కాలనీ వాసులు తనకు చెప్పిన సమస్యలన్నీ తాను పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీనిచ్చారు.





అల్విన్ కాలని డివిజన్ సిక్కుల బస్తీ , పీజేఆర్ నగర్,గురు గోవింద్ సింగ్ కాలనీలో , వరద నీరు రోడ్ల మీదకు పొంగుతుందని సమాచారం అందుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంక టేష్ గౌడ్, హుటాహుటిన అక్కడకు చేరుకుని, జీహెచ్ఎంసీ, ఏమర్జెన్సి సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టడం జరిగింది.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

భారీ వర్షాలతో జాగ్రత్త : శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయి, డ్రయినే జీలు పొంగిపొర్లే ప్రమాదం పొంచి ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈదురు గాలుల వలన చెట్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలని, శిథిలా వస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు అప్రమ త్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని కూన శ్రీశైలం గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కుత్బు ల్లాపూర్ నియోజ కవర్గ పరిధిలో ఎక్కడ ఇలాంటి సమస్య ఉన్న తన కు వెంటనే సమాచారం అందిం చవలసిందిగా కోరుతూ..తాను నిరంతరం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రజా ప్రతినిధు లు, అధికారులు నాయకులు, బీజేపీ శ్రేణులు, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు-2023

నవతెలంగాన-సిటీబ్యూరో

విద్యా సంవత్సరం 2023 గాను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు - 2023కు అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆగస్టు 5వ తేదీ లోగా (2 సెట్స్) దరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించం అని తెలిపారు. డీడీఓ (డ్రాయింగ్,డిస్బర్సింగ్ ఆఫీసర్) ధృవీకరించని దరఖాస్తులు తీసుకోబడవు అని తెలిపారు. సలహాలు, సందేహాల నివృత్తి కోసం 9177154399 నెంబర్ ని సంప్రదించాలని పేర్కొన్నారు.

ఇంటి నుండి వెళ్ళిన యువతి అదృశ్యం

నవతెలంగాణ-బాలానగర్



ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ యువతి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ. కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో నివాసముండే ఆర్.ఆశాజ్యోతి (27) నగరంలోని సోమాజిగూడలో ఎస్ఆర్‌కే కన్స్ట్రక్షన్‌లో పని చేస్తున్నది. యథావిధిగా బుధవారం ఉదయం డ్యూటీకి వెళ్లకుండా ఇంట్లోనే ఉంది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన బట్టలు తీసుకుని బయటకు వెళ్లింది. తిరిగి వస్తుందిలే అని భావించిన కుటుంబ సభ్యు లకు సాయంత్రమైనా రాకపోయే సరికి ఆశాజ్యోతి ఆచూకీ కోసం కుటుంబ సభ్యు లు పరిసర ప్రాంతాలలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆశాజ్యోతి అన్న ఆనంద్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ 8 వ వార్డ్ జయభేరి కాలనీలో వర్షాలకు నాలా ఉప్పొంగడంతో కాలనీలు, రహదారులు నీట మునగడంతో హుటాహుటిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివారెడ్డి గురువారం ముంపు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నాలా సహజ ప్రవాహానికి అడ్డుగా నిర్మించిన కట్టడాలను గుర్తించారు. వెంటనే కొంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్మెన్ కు పిర్యాదు చేయడంతో కదిలిన అధికార యంత్రంగం జేసీబీతో నాలా సహజ ప్రవాహానికి



అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చి వేశారు. అదే విధంగా ఫాక్స్ సాగర్ పరివాహక ముంపు ప్రాంతమైన ఉమా మహేశ్వర కాలనీని జ్యోత్స్నా శివ రెడ్డి సందర్శించి కొంపల్లి మున్సిపాలిటీ లో వరదలకు శాశ్వత పరిష్కారం చూపించాలని జ్యోత్స్నా శివారెడ్డి డిమాండ్ చేశారు. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే నాలా సహజ నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా దూరదృష్టితో ప్రణాళికలు ఉండాలని జ్యోత్స్నా శివారెడ్డి అధికారులకు సూచించారు. నవతెలంగాణ-బాలానగర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్, ఎం.ఎన్.రెడ్డి నగర్‌లో కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, కాలనీలోని భారీగా రోడ్లపై వరద నీరు ప్రవహిస్తూ ఇండ్లలోనికి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయం తెలుసుకొని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డికాలనీలో పర్యటించారు. వెంటనే సహాయక చర్యలు చేయవలసిందిగా అధికారులకు కోరారు. అనంతరం కుత్బుల్లాపూర్‌లో పర్యటించి శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని సూచించారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



జై భీమ్ ఆర్మీ చీఫ్, అంబేద్కరిస్ట్ జాతీయ అధ్యక్షుడు ఆజాద్ సమాజ్ పార్టీ చంద్రశేఖర్ ఆజాద్ హైదరాబాద్ నగరా నికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత నివాసంలో వారిని శాలువా తో సత్కరించి, అభినందించిన జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమార స్వా మి, పలువురు తెలంగాణ కార్పొరేషన్ చైర్మెన్లు. ఆ తర్వాత ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వెళ్లి, ఎమ్మెల్సీ కవిత, చైర్మెన్‌ను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



నవతెలంగాణ-సీటీబ్యూరో

పేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-సిటీబ్యూరో



దిల్‌సుఖ్‌నగర్‌లోని ఇందిరా నగర్ కి చెందిన నిరుపేద కుటుంబానికి సహృదయా ఫౌండేషన్ (యు.ఎస్.ఏ) సహకారంతో ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేశారు. ఆ ప్రాంతానికి చెందిన మహమ్మద్ కూలీ పనులు చేసుకొని బతుకుతున్నాడు. గత కొంత కాలంగా అతని భార్య సర్వికల్ క్యాన్సర్‌తో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటోంది. భార్య చికిత్స కోసం ప్రతి రోజూ ఆస్పత్రికి వెళుతూ మహమ్మద్ పనికి వెళ్ళలేకపోతున్నాడు. వీరికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కనీసం తినడానికి కూడా తిండి లేక ఇబ్బంది పడుతున్నారు. నాలుగు నెలల నుంచి ఇంటి అద్దె కూడా చెల్లించక పోవడంతో ఓనర్లు ఇల్లు ఖాళీ చేయమంటున్నారు. ఈ విషయాలను సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రేరణ ఫౌండేషన్ ఫౌండర్ శరత్ సుదర్శి స్పందించి సహృదయా ఫౌండేషన్(యు.ఎస్.ఏ) ఫౌండర్ బిందు తాడివాకతో కలిసి మహమ్మద్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసరాలు, నాలుగు నెలల ఇంటి అద్దె చెల్లించి మానవత్వాన్ని చాటుకున్నారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి



- నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూ టీ కమిషనర్ ఏ.నాగమణి ,గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎల్. పి. మల్లారెడ్డి , కూకట్‌పల్లి ఏసీపీ శివ భాస్కర్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు గురువారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని వారి నివాసంలో కలిశారు. కొద్ది రోజు లుగా నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరదలపై ఎప్పటికప్పుడు అధికా రులు సమీక్షలు జరుపుతూ నియోజకవర్గ పరిధిలోని పురా తన భవనాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎమ్మెల్యే తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న ఉన్నతాధికారులతో సహా కిందిస్థాయి సిబ్బంది వరకు అందరూ పనిచేయలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు.

అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం

- దొడ్ల రామకృష్ణ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్‌గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన, అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ అవుల్ ఫకీర్ జైనలబ్దీన్ అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా, ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు, పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యం.ఎ కరీమ్, షౌకత్ అలీ మున్నా, యం.ఎ సమ్మద్, ఖాజా మియా, జగదీష్, యం.డి సలీమ్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

లోతట్టు ప్రాంతాల్లో ముంపు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని ఫాక్ సాగర్ చెరువు నిండుకుండలా మారింది. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మాజీ కార్పొరేటర్, 130 డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ చెరువును సందర్శించారు. బస్తీ వాసులు ముంపుకు గురి కాకుండా ఇరిగేషన్ , జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు, సుభాష్ నగర్ సొసైటీ సభ్యులు, కాలనీ వాసులు.. తదితరులు పాల్గొనడం జరిగింది.

కుత్బుల్లాపూర్ : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీటి నుండి సుభాష్ నగర్ 130 డివిజన్ ప్రజలకు ఏమాత్రం ముంపు సమస్య తలెత్తకుండా చూసేందుకు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సూరారం హెూం జెండా దగ్గర ఫ్రీ లెఫ్ట్, వర్షపు నీరు లోతుట్టు ప్రాంతాలను అధికారులు పాపమ్మ, సురేందర్ నాయక, వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌లతో కలిసి స్వయంగా పరిశీలించారు.



వర్షపునీరు రోడ్లపై నిలవకుండా చర్యలు చేపట్టాలి



- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన దీన్ దయల్ నగర్, జింకలవాడల్లో సీఐటీయు ఆధ్వర్యంలో గురువారం జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద నీరు ప్రధాన రహదారులపై చేరి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతోందని, సంబంధిత ప్రజా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి నీరు నిలవకుండా సంబంధిత అధికారులు సమస్య పరిష్కారం కోసం నెలకొన్న కారణాలపై చర్చించి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు, చైతన్య రెడ్డి, కార్తీక్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మబండలో ఇండ్లలోకి వరద నీరు

- మోటార్లతో నీటిని తొలగించిన డీఆర్ఎఫ్ బృందం
- అధికారులు, ప్రజా ప్రతినిధుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముంపునకు గురైన ఇండ్లు, ఇండ్లలోకి చేరిన నీరు ,తడిసిన వంట సామగ్రి, కూకట్‌పల్లి సర్కిల్ అల్విన్ కాలని డివిజన్ పరిధిలోని సిక్కు బస్తీలో, గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా, దాదాపు ఇరవై ఇండ్లలోకి వరద నీరు చేరి నరకయాతన అనుభవించిన బస్తీ వాసులు. ఈ సందర్భంగా ఇండ్లలోకి వరద నీరు చేరిన బాధిత కుటుంబాలు మాట్లాడుతూ రాత్రంతా నిద్ర లేకుండా గడిపామని తెలిపారు. ఇండ్లలోకి నీరు చేరి, బియ్యం, పప్పు ,ఉప్పు వంటి వంట సరుకులు పూర్తిగా తడిచిపోయావి. వంట వండుకునే అవకాశం లేక, చిన్న చిన్న పిల్లలతో ఇంట్లో ఉండలేని దయనీయ స్థితిలో గడుపుతున్నామని అన్నారు. ఇంత కష్టాల్లో ఉన్నప్పటికీ, అధికారులు కానీ ,స్థానిక ప్రజా ప్రతినిధులు కానీ ఎవ్వరూ కూడా మమ్మల్ని ఆదుకునేందుకు రాలేదని, ఓట్ల కోసం మాత్రం మా బస్తీలోకి వచ్చి దండాలు పెడతారని బాధిత కుటుంబాలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.



బాధిత కుటుంబాలకు అండగా పోలీస్‌లు, డీఆర్ఎఫ్ బృందాలు

గురువారం ఉదయం నుండి, డీఆర్ఎఫ్ బృందం, జగద్గిరిగుట్ట పోలీసులు ముంపునకు గురైన ఇండ్లలోని నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ డీఎఫ్ఓ మహేందర్ రెడ్డి, ఎస్ఎఫ్ఓ సుధాకర్, డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి మోటార్లతో వీధుల్లో, ఇండ్లలో ఉన్న వరద నీటిని తొలగిస్తూ, మ్యాన్ హోల్ తెరచి వరద నీటిని డ్రయినేజ్ కాలువలోకి మళ్లించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రమిస్తు వరద నీటిని బయటకు తోడేయటం జరిగింది. జగద్గిరిగుట్ట సి.ఐ క్రాంతి కుమార్, ఎస్సై, పోలీసు సిబ్బంది దగ్గర ఉండి వరద పరిస్థితిని పరిశీలిస్తూ స్థానికులకు సాయమందించారు.



అక్రమ నిర్మాణం వల్లనే వరదలు

గత పదేండ్లుగా ఎప్పుడూ రాని వరద నీళ్లు ఇప్పుడే రావడానికి కారణం, కాలువకు అడ్డంగా నిర్మించిన అక్రమ నిర్మాణమే కారణమని స్థానిక యువకులు చెబుతున్నారు. ఈ నిర్మాణం లేకముందు కాలువ ద్వారా వినాయకుని గుడి మీదుగా బయటకు వెళ్ళిపోయేవని, ఇప్పుడు ఆ పరిస్థితి లేక ఇండ్లలోకి వరదలు వ స్తున్నాయని, కొండ పై నుండి వచ్చే వరద కాలువకు అడ్డంగా ఐదంతస్తుల భవనం అక్రమంగా నిర్మించడం వల్ల కాలువ పూర్తిగా మూసుకుపోయి, వరద నీళ్లన్నీ ఇండ్లలోకి వచ్చి మా ఇండ్లన్నీ ముంపుకు గురయ్యాయని స్థానిక యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.




అలుగు పారుతున్న చెన్నాపురం చెరువు నవతెలంగాణ-జవహర్‌నగర్

పేదలకు ఆహారం ప్యాకెట్లు పంపిణీ



నవతెలంగాణ-మేడ్చల్
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మేడ్చల్ మున్సిపల్ పరిధిలో ఆహారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలు, గుడిసెలల్లోని వారికి గురువారం మంత్రి మల్లారెడ్డి యువసేన ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ బాసురాది భాస్కర్ యాదవ్ ఆహారం ప్యాకెట్లను అందజేశారు. ఆహారం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలను గుర్తించి ఆదుకోవాలని ఉద్దేశంతోనే ఆహారం ప్యాకెట్లను అందజేసినట్టుగా తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్, కౌన్సిలర్లు కౌడే మహేష్,బత్తుల శివ కుమార్ యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ,నాయకులు ఒగ్గు శంకర్,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,రవీందర్ గౌడ్ లు పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన

- నాగారం మున్సిపాల్టీలో మునిగిన కాలనీలు
- అవస్థలు పడుతున్న ప్రజలు
- కాలనీల్లో పర్యటించిన ప్రజాప్రతినిధులు





నవతెలంగాణ-కీసర
వర్షాలు దంచి కొడుతుండడంతో నాగారం మున్సిపాల్టీలో కాలనీలు పూర్తిగా జలమయంగా మారాయి. ఇండ్లలోకి నీరు చేరుకోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నాగారం కుషాయిగూడ ప్రధాన రోడ్డు పై నీరు నిలిచి పోవడంతో రాక పోకలు సరిగ్గా లేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాంపల్లి చర్లపల్లి రహదారి లో ఎర్రిమల్లే వాగు పెద్ద ఎత్తున్న పొంగి పొర్లడంతో వాహనదారుల రాక పోకలు స్తంభించిపోయాయి. వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సహాయక చర్యల్లో భాగంగా నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ,కౌన్సిలర్ లు పంగ హరిబాబు , గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ లు ప్రజలను అప్రమత్తం చేసి వసతులు కల్పించారు.

ఎక్కడ చూసినా నీరే

నవతెలంగాణ-బోడుప్పల్
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బోడుప్పల్ ,పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలో ఎక్కడ చూసినా వర్షం నీరు



వచ్చి చేరింది. జంట కార్పొరేషన్ల పరిధిలోని వివిధ డివిజన్లు పూర్తి స్థాయిలో నీట మునిగి పోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. కార్పొరేషన్లలో వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు గాను మేయర్లు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి కార్పొరేషన్ సిబ్బందిని అప్రమత్తం చేశారు.









రౌండ్ ది క్లాక్ పనిచేస్తున్న కంట్రోల్ రూమ్

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో
జీహెచ్ఎంసీలో కంట్రోల్ రూమ్ రౌండ్ ది క్లాక్ పని చేస్తున్నదని మేయర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ కార్యాలయంలో మాట్లాడుతూ కంట్రోల్ రూమ్‌కు గాని డీఆర్ఎఫ్ కంట్రోల్ రూం కు సమస్యల పై వచ్చిన ఫిర్యాదులు అదే రోజు క్లియర్ వేస్తున్నట్టు చెప్పారు. నగరంలో 11 సెంటి మీటర్ల వర్షపాతం అత్యధికంగా నమోదయ్యిందని కంట్రోల్ రూమ్ కూడా రౌండ్ ది క్లాక్ పని చేస్తున్నాయన్నారు. అనం తరం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలో 450 టీమ్స్ పనిచేస్తున్నాయని అందులో 39 మాన్సూన్ ఎమర్జెన్సీ టీంలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నీటిని తొలగించేందుకు 1097 పంప్ సెట్‌లను ఏర్పాటు చేశామన్నారు. నగర పరిధిలో 185 చెరువులు ఉండగా ఏడు చెరువులలో సర్ ప్లస్ నీరు వెళుతున్నాయని, మరో 35 చెరువులలో ఎఫ్.టీ.ఎల్ కలిగి ఉన్నట్టు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 339 వాటర్ లాగిన్ పాయింట్ ఉన్నాయని, జూలై మాసంలో 60 శాతం ఎక్కువగా వర్షం కురిశాయన్నారు. వర్షా కాలంలో సెల్లార్ నిర్మాణాలను చేపట్టకుండా చర్యలు తీసుకున్నట్లు, ఇంతకు ముందు నిర్మించిన సెల్లార్‌ల వద్ద అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తం చేశామన్నారు.

చెరువులో కలుషిత వ్యర్థాలు.. వేల చేపలు మృత్యువాత..!

- ఘట్కేసర్ మండలం ఎదులాబాద్‌లో ఘటన
- రూ. లక్షల నష్టం వాటిల్లిందని మత్స్యకారులు ఆవేదన



నవతెలంగాణ-ఘట్కేసర్
ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ లక్ష్మినారాయణ చెరువులో కలుషిత వ్యర్థాలు కలవడంతో వేలసంఖ్యలో చేపలు మృత్యువాత పడ్డాయని స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జవహర్ నగర్ లోని డంపింగ్ యార్డు నుంచి వ్యర్థరసాయనాలు రాంపల్లిచెరువులో పడి అక్కడి నుండి ఎరిమల్లేవాగు ద్వారా నేరుగా ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో కలుస్తున్నాయి. దీంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ మూసీనది నీళ్ళతో ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే ప్రస్తుతం జవహర్ నగర్ డంపింగార్డు వ్యర్థ రసాయనాలు కలుస్తున్నాయని తెలిపారు. మూసీనది నీళ్ళకంటే జవహర్‌నగర్ డంపింగార్డు వ్యర్థాలే చాలా ప్రమాదకరంగా ఉన్నాయని మత్యకారులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో దాదాపు 400 కుటుంబాలు చెరువులో చేపలు పట్టుకోని జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. వ్యర్థాలు ఇలాగే కలిస్తే రెండు సంవత్సరాలలో చెరువు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు డంపింగ్ వ్యర్థాలు కలవకుండ తగిన చర్యలు తీసుకుని చెరువును కాపాడాలని ఎదులాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పూస యాదగిరి, కార్యదర్శి పూస నర్సింగరావు. మాజీ అధ్యక్షకార్యదర్శులు మెంగ బాలకృష్ణ, పూస బాలయ్య, మత్స్యకారులు కోరుతున్నారు.

జవహర్‌నగర్‌లో లోతట్టు ప్రాంతాలు జలమయం

- పునరావాస కేంద్రాలకు 8 కుటుంబాలు



నవతెలంగాణ-జవహర్‌నగర్
జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో వరుసగా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కార్పొరేషన్ లోని పాపయ్యబస్తీ నీట మునిగిపోయింది. ఈ సందర్భంగా ముంపునకు గురైన కాలనీలో కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టిశ్రీనివాస్ పర్యటించారు. నీట మునిగిన 8 కుటుంబాల ఇండ్లలోని వాళ్ళను పునరావాస కేంద్రానికి తరలించి వారికి సహకారం అందించారు. అనంతరం జేసీబీ సాయంతో కాలువ తీసి వర్షపు నీటిని తొలగించారు. కమిషనర్ రామలింగం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్కుమార్ రెడ్డి , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది సెలవులు రద్దు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీ బ్యూరో
జిల్లాలోని వైద్య, ఆరోగ్య సిబ్బంది సెలవులను రద్దు చేస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ప్రకటించారు. అత్యవసర సేవలను మినహాయింపు ఇస్తున్నట్టు తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా చీఫ్ సెక్రటరీ, ఆరోగ్య కార్యదర్శి, రాష్ట్ర అన్ని హెచ్ఓడీ లు, రాష్ట్ర, జిల్లా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన దృష్ట్యా గురువారం పుట్ల శ్రీనివాస్ జిల్లా కో-ఆర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ కోట్యా నాయక్ తో కలిసి ఘట్కేసర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అన్ని స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా డిఎంహెచ్ఓ పరిధిలో పని చేస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అన్ని లీవ్‌లను తక్షణమే రద్దు చేస్తున్నట్టు తెలు పుతూ అత్యవసర సెలవులకు మినహాయింపు ఇస్తున్నట్టు తెలిపారు. జిల్లా యంత్రాంగం నోటీసు లేకుండా ఎలాంటి సెలవులు మంజూరు చేయకూడదని ఆదేశాలు ఇచ్చారు. గర్భిణులను తక్షణమే వారి డెలివరీ తేదీ కంటే 10 రోజుల ముందు డెలివరీ కావాల్సిన వారిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా, ఏరియా ఆస్పత్రులకు తరలించాలని సూచించారు. హైరిస్క్ ఉన్న గర్భిణులను పర్యవేక్షిం చడానికి ఎన్ఎం, ఆశాల సమన్వయంతో వెంటనే ఆస్పత్రికి తరలించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటికే ఐడి ఓసి, కలెక్టరేట్ అంతాయపల్లి వద్ద 24బై7 కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా హెల్ప్ లైన్ నంబర్ 9492409781 గురించి సిబ్బంది తెలుసుకోవాలన్నారు. ఏదైనా అత్యవసర సంబంధిత ఫిర్యాదుల కోసం ఆ నెంబర్ కు కాల్ చేయాలన్నారు. పిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, బస్తీ, పల్లె దవాఖానాలలో ఏ ఎస్ వి (యాంటీ స్నేక్ వెనమ్) ఆ ఆర్ వి (యాంటీ రాబీస్ వ్యాక్సిన్) సహా అన్ని అత్యవసర మందులను ఉంచుకోవాలని, లేదంటే జిల్లా కార్యాలానికి చెబితే ఏర్పాటు చేస్తామన్నారు. వైద్య అధికారులు ఎన్ఎం, ఆశాలతో అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్, వెల్ఫేర్ హాస్టల్స్, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలను సందర్శించి హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపాల్స్, కేర్ టేకర్ల సమన్వయంతో వైద్య శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే ప్రభావం దృష్ట్యా డీసీహెచ్ఎస్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓలు, ఎంఓల సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచి, వాటర్ లాగింగ్ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు.

రామంతపూర్ పెద్ద చెరువు

ముంపు ప్రాంతాల ప్రజలకు పరిష్కారం



- ఎమ్మెల్యే కృషితో సమస్య పరిష్కారం
- హర్షం వ్యక్తం చేసిన ప్రజలు
- ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కృషితో ఎస్ఎన్‌డీపీ నిధుల ద్వారా రామంతపూర్ పెద్ద చెరువు పెద్ద చెరువు ముంపు ప్రాంత ప్రజలకు పరిష్కారం లభించింది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా బయటకు వెళ్లేందుకు అవుట్ లెట్ ద్వారా నీటిని పంపించారు. దాంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఇరిగేషన్ సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే రామంతపూర్ పెద్ద చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా, ముందు చూపులేని నాయకులతో రామంతాపూర్ లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎల్లప్పుడు వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాల చేతిలో పట్టుకొని దిక్కుతోచని స్థితిలో భయాందోళన గురికావాల్సి వచ్చేదన్నారు. అయితే రామంతపూర్ పెద్ద చెరువులో నీరు నిలవకుండా ఎస్ఎన్‌డీపీ పనుల ద్వారా అవుట్ లెట్ ద్వారా నీటిని పంపించినట్టు వివరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు పవన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, లేతాకుల రఘుపతి రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, రంగు ప్రసాద్ గౌడ్, కంచర్ల సోమిరెడ్డి, ఏళ్లంకి రవీందర్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు పసుమర్తి నగేష్, అజిత్ రెడ్డి, మహేందర్ గుప్త, అనిల్, జయ చంద్ర రెడ్డి, జే. సి మల్లయ్య, పురుషోత్తం రెడ్డి,శ్రావణ్ ,రాజు, స్థానికులు పాల్గొన్నారు.



ఘనంగా తీజ్ పండుగ



నవతెలంగాణ-శామీర్ పేట
మూఢుచింతలపల్లి మండలం నాగిశెట్టి పల్లి గ్రామ లంబాడా తండాలో గురు వారం గిరిజన సంప్రదాయంలో భాగమైన తిజ్ పండుగను ఆట పాటలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో కార్మిక శాఖ మంత్రి చామకుర మల్లా రెడ్డి పాల్గొని గిరిజన యువతులతో కలిసి నత్యం చేశారు. లంబాడా సోదర సోదరి మణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డీసీఎంస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, సర్పంచ్ కపాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, గాజ కృష్ణ , నాయిని కృష్ణ , మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేసిన వంగేటి పర్వత్ రెడ్డి

నవతెలంగాణ-కీసర
కీసర మండలంలో పంచాయతీ కార్మి కులు గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తుండటం తో గురువారం బీఆర్ఎస్ కీసర మండల ఉపాధ్యక్షుడు వంగేటి పర్వత్ రెడ్డి వారికి కీసర మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అన్నదానం చేసి మానవత్వం చాటుకున్నారు .పంచాయతీ కార్మికులకు వ్యక్తిగతంగా తన వంతు సహకారం అందజేస్తానని వంగేటి పర్వత్ రెడ్డి తెలిపారు.



మైనార్టీల సంక్షేమానికి అన్ని రకాల కార్యక్రమాలు

- కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



నవతెలంగాణ-ఉప్పల్
మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల కార్యక్రమాలు తీసుకొస్తుందని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో పేద ముస్లిం, క్రిస్టియన్ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో మైనార్టీలు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్‌ను కలిసి లబ్దిదారులకు కుట్టు మిషన్లు ఇప్పించాలని కోరారు. దాంతో ఎమ్మెల్యే సహకారంతో కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 'కేసీఆర్ కానుక' పేరుతో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ద్వార కుట్టు మిషన్లు పంపిణీ చేయబోతున్నట్టు వివరించారు. డివిజన్‌లోని అర్హులైన మైనార్టీ లబ్దిదారులకు కుట్టు మిషన్లు అందేలా కషి చేస్తామని అన్నారు.తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ముస్లిం, క్రిస్టియన్స్ మహిళలకు,. ఒంటరి మహిళలు, పేద మహిళలకు తొలి ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా మైనార్టీ నాయకురాలు శేహనాజ్ , మైనార్టీ లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్యూబా మంఖాడ పోరాటం 70వ వార్షికోత్సవం పై చర్చ



నవతెలంగాణ-కాప్రా
క్యూబా విప్లవం జయప్రదం కావటానికి విప్లవకారుల పోరాట స్ఫూర్తికి చిహ్నంగా నిలిచిన క్యూబా మంఖాడ ఆయూదాగారంపై చేసిన పోరుకు 70వ వార్షికోత్సవం సందర్భంగా అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం, తెలంగాణ ప్రజా సాంస్కతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ కమలానగర్ ఆఫీసులో చర్చ కార్యక్రమం గురువారం జరిగింది. ఐప్సో జిల్లా నాయకులు శ్రీమన్నారాయణ ప్రధాన వక్తగా మాట్లాడారు. క్యూబా విప్లవం ప్రపంచ శాంతి కాముకులకు ఎంతో ప్రేరణ కలిగిస్తాయని చెప్పారు. అమెరికా కుట్రలను 638 సార్లు ఎదుర్కొని శాంతి నెలకొల్పటంలో ప్రధాన భూమిక నిర్వహించారని చెప్పారు. ప్రపంచంలో అణు బాంబులు అవసరం లేదని, ప్రజారోగ్యం కోసం డాక్టర్లను తయారు చేయాలని నిర్ణయించుకొని ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. తమ దేశాన్ని బానిసలుగా చేసుకున్న దేశాలకు కరోనా సమయంలో డాక్టర్లను నర్సులను మందులను అందించి నూతన అవసరమైన విధానాలను చూపించారని చెప్పారు. ఈ చర్చ కార్యక్రమం సమన్వయంగా స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదిగిరి రావు వ్యవహరించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ మంఖాడ పోరాటం తర్వాత కాలంలో కాస్ట్రో నాయకత్వాల చేగువేరా సహకారంతో విప్లవం జయప్రదం చేశారని వారికి జేజేలు చెప్పారు. శ్రీనివాస రావు, సంతోష్ తదితరులు ప్రసంగించారు. ప్రపంచ శాంతికి క్యూబా దేశం ఒక దిక్సూచిగా నిలిచిందన్నారు.



మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రత నెలకొల్పాలని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తే ఆఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వినోద అన్నారు. గురువారం రామంతపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత 83 రోజులుగా మణిపూర్‌లో అనేక అల్లర్లు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. లైంగిక దాడులకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఐద్వా డిమాండ్ చేస్తున్నట్టు ఆమె తెలిపారు. దేశవ్యాప్త ఆందోళన నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. నవతెలంగాణ-ఉప్పల్

కేసీఆర్‌ది మాటల ప్రభుత్వమే చేతల ప్రభుత్వం కాదు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- శామీర్‌పేటలో పీఎం కిసాన్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి



నవతెలంగాణ-శామీర్‌పేట
కేసీఆర్‌వి మోసం చేసే మాటలు, మభ్యపెట్టే మాటలని, బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే చేతల ప్రభుత్వం కాదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గురువారం శామీర్ పేట మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రధానమంత్రి సమృద్ధి కిసాన్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'ఏమైంది కేసీఆర్ వర్షాలు కురిసినప్పుడు, తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోతే ఎకరాకు 10 వేలు ఇస్తానంటివి కదా ఏమైంది. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వమని హైకోర్టు చెబితే కోర్టును కూడా లెక్క చేయలేదు. కేసీఆర్ డాక్టర్ బాబా సాహెబ్ రాజ్యాంగం అనుసరించకుండా నిజాం రాజ్యాంగం కల్పించిన కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు పి విక్రమ్ రెడ్డి, జిల్లా నాయకులు హైమా రెడ్డి, మండల అధ్యక్షుడు కైరా యాదగిరి, ఎంసీ పల్లి బిజెపి అధ్యక్షుడు నందాల శ్రీనివాస్, సుధాకర్ నాయక్, వెంకటేష్ నాయక్ నాగార్జున పటేల్, నరేష్ పటేల్, రతన్,రాజు యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంటెక్ విద్యార్థి రోహిత్ రాజ్‌కు అభినందనలు



నవతెలంగాణ- బడంగ్ పేట్

నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్యతోనే మంచి గుర్తింపు వస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పార్టీ బాలాపూర్ బూత్ అధ్యక్షురాలు జిల్లా అనితా బాలరాజుల కుమారుడు జే.బీ.రోహిత్ రాజ్.. మద్రాస్ ఐఐటీ నుండి ఎంటెక్ పట్టాను పొందారు. ఈ మేరకు గురువారం మహిళా కన్వీనర్ ఇందుమతితో కలిసి గుడ్ల శ్రీనివాస్..రోహిత్ రాజ్‌ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రిష్ణ, మైలారం జగన్, అశోక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్ డివిజన్ ఏసీపీగా వెంకన్న నాయక్



నవతెలంగాణ- సంతోష్ నగర్

సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని సైదాబాద్ పోలీస్ డివిజన్‌కు తొలి ఏసీపీగా డి.వెంకన్న నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సైదాబాద్, మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లో కలుపుతూ కొత్త డివిజన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. (ట్రాఫిక్), డబీర్ పురా, మహేశ్వరం, ఎల్బీనగర్ (ట్రాఫిక్) పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. రాచకొండ ఎస్ఓటీ ఏసీపీగా బాధ్యతల్లో కొనసాగుతున్న ఆయనను సైదాబాద్ ఏసీపీగా బదిలీ చేస్తూ ఈ నెల 21న తెలంగాణ డీజీపీ అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వెంకన్న నాయక్‌కు ఇటీవల ఏసీపీగా పదోన్నతి పొందిన (సైదాబాద్ పోలీస్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్) కె. సుబ్బరామిరెడ్డి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఇన్‌స్పెక్టర్ బండారు చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీజే అబ్దుల్ కలాంకు నివాళులు



నవతెలంగాణ-వనస్థలిపురం

భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 8వ వర్ధంతిని గురువారం వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ శాఖలో శాస్త్రవేత్తగా దేశానికి ఎంతో సేవచేశారని కొనియాడారు. 2002 నుండి 2007 వరకు భారత 11వ రాష్ట్రపతిగా పనిచేశారని గుర్తుచేశారు. నివాళి అర్పించిన వారిలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్ కుమార్, బీరం శ్రీదర్, స్ఫూర్తి సేవాసమితి ప్రతినిధులు పెండ్యాల యాదగిరి, భాస్కర్, దేవదాస్, శ్రీనివాస్, అంజయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

'అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి'



నవతెలంగాణ-వనస్థలిపురం

ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ కోరింది. యూనియన్ ఆధ్వర్యంలో గురువారం వనస్థలిపురం గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ హరిప్రియ, ఆర్‌ఎం ఓ డాక్టర్ కృష్ణలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వ ఖజానా నుంచి వేసేలాగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. డాక్టర్ హరిప్రియ, ఆర్ ఎం ఓ డాక్టర్ కృష్ణలు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకం భిక్షపతి, అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ శాంతి కుమార్, తెలంగాణ వెల్నెస్ సెంటర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రిజ్వాన్ మహమ్మద్, తెలంగాణ వెల్నెస్ సెంటర్ వనస్థలిపురం ఉద్యోగులు, గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ, బడంగ్ పేట్

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని.. మున్సిపల్ కార్పొరేషన్, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. దీంట్లో భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు డెంగు, మలేరియా, కంటికి సంబంధించిన వ్యాధులు సంక్రమించకుండా దగ్గరలోని పీహెచ్‌సీ కేంద్రంలో డాక్టర్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ శాఖ సిబ్బంది సరైన విధంగా స్పందించడం లేదని కార్పొరేటర్లు తెలుపగా.. డీఈలు, ఏఈలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశాలు జారి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ బి. సుమన్ రావు, డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఏఈఈ వినీల్ గౌడ్, హెల్త్ ఆఫీసర్ నర్సింగ్ రావు, మేనేజర్ నగేష్ బాబు, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శశికళ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధావులు, డాటా సైన్స్ బ్రోచర్ విడుదల



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

తట్టి అన్నారంలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కాలేజీలో కృత్రిమ మేధావులు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డేటా సైన్స్ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన బ్రోచర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ హృదయ్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 29, 30 తేదీల్లో కృత్రిమ మేధావులు, డేటా సైన్స్ (ఐసిఎఐడిఎస్) పై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవెంట్స్‌లో పాల్గొనే వారి నుంచి వివిధ రంగాల్లో వారి ఆలోచన విధానాలు, పరిశోధన ఫలితాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానం పంచుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, డీన్‌లు, హెచ్‌ఓడీలు ఫ్యాకల్టీ, ఏవో రాజు తదితరులు పాల్గొన్నారు.

30మందిపై ఈ పెట్టి కేసులు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళలో సమయానికి మించి నిర్వహిస్తున్న హోటల్స్, దాబాలు, షాపుల యాజమాన్యాలపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 30 మందిపై అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. సీఐ మన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం..రాత్రి సమయాల్లో సమయానికి మించి హోటల్స్, దాబాలు, షాపులు నడిపినా.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా సంచరించినా, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవరించిన 30 మంది పై ఈ పెట్టి కేసులు నమోదు చేసి హయత్ నగర్ కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఒకటి, రెండు సార్లు తిరిగి పట్టుబడితే వారిపై కేసు నమోదు చేసి, జైల్‌కు పంపిస్తామని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

పలు చోట్ల ముంపు ప్రాంతాల పరిశీలన



నవతెలంగాణ - మీర్ పేట్

భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు సూచించారు. గురువారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని కోరారు. వర్షపు నీరు నాళాలు, కాల్వల్లోంచి సజావుగా వెళ్లేందుకు వాటిల్లో ఉన్న చెత్తను తొందరగా తొగించాలని అధికారులను ఆదేశించారు. చెరువు దిగువ ప్రాంతాల్లో ఉన్న కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్లపై నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులకు కోరారు. చందన చెరువు ఎదురుగా ఆర్సీఐ రోడ్డు పైన ఉన్న వర్షపు నీరు సజావుగా వెళ్ళేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ ఎ.వాణి రెడ్డి, డీఈ గోపీనాథ్, ఏఈ శ్రీనివాస్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు ఉన్నారు.

ఎల్బీనగర్ :



సరూర్ నగర్‌లో ముంపునకు గురైన ప్రాంతాలను గురువారం మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుళ్ళ శివప్రసాద్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీ, జేబీ కాలనీ, డాక్టర్స్ కాలనీలు ఈ భారీ వర్షాలకు జలమయం అయ్యాయని చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చామని గొప్పలు చెప్తున్న బీఆర్ఎస్ నాయకులు..ఒకసారి ఈ ప్రాంతంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పరిస్థితిని చూసి సిగ్గు తెచ్చుకోవాలని విమర్శించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధు సూదన్ రావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్, పంతంగి రాము గౌడ్, ఇమ్రాన్ అలీ, తాండ్ర భాస్కర్, ఖలీల్, సంతోష్ కుమార్, ఆంజనేయులు, శ్రీనివాసు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మీర్ పేట్ :



అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్ అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు, మంత్రాల చెరువు, చందన చెరువు, ట్రంక్ లైన్‌లను గురువారం డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ ఎ.వాణి రెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపు నీరు సజావుగా వెళ్లేవిధంగా చర్యలు చేపట్టాలని..ట్రంకులైన్, నాళాలు, కాల్వలను శుభ్రం చేయాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. శ్రీలత-9640491615, రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు ఎ.సుమన్ గౌడ్-9182137107 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ గోపీనాథ్, ఏఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,నాయకులు దీప్ లాల్ చౌహన్ పాల్గొన్నారు.

హయత్‌నగర్ / వనస్థలిపురం :



హయత్ నగర్ డివిజన్‌లోని హైకోర్టు కాలనీ, భాగ్యలత, బీడీఎల్ కాలనీల నుంచి భారీగా వచ్చే వర్షపు నీటితో రోడ్లు జలమయం అయ్యాయి. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజతో కలిసి డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి గురువారం ఆ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జేసీబీ, మాన్ సూన్ టీమ్ సహాయంతో దిగువ ప్రాంతానికి వర్షపు నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కనీసం నిత్యవసర సరుకుల కోసం బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి ఉమా, డీఈ దామోదర్ రావు, ఈఈ రమేష్, ఏఈ నరేంద్ర తేజ, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ :



ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మల్లాపూర్ నుండి జల్ పల్లి వెళ్లే దారిలో నిలిచిపోయిన నీటిని, 13,15 డివిజన్లలోని పలు కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డి, ఎర్ర జైహింద్, పలు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంతోష్ నగర్ :



యాకత్‌పురా నియోజకవర్గ ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని పరిశ్రమల ప్రాంతాల్లో కార్పొరేటర్ జనగాం శ్వేతా మధుకర్ గురువారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీ, కృష్ణానగర్ కాలనీ, పలు కాలనీలో పర్యటించినట్లు తెలిపారు. ఎస్ఎన్ డిపి కాంట్రాక్ట్, జీహెచ్ఎంసీ మాన్సూన్ అత్యవసర బృందంతో, డీఆర్ఎఫ్ సిబ్బందితో రోడ్డుపై నిలిచిన నీటిని, విరిగిన చెట్లను తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ :

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నాగోల్ డివిజన్‌లోని పలు కాలనీల రోడ్లన్నీ జలమయంగా మారాయి. జైపూర్ కాలనీ, వెంకటరమణ కాలనీ, బండ్లగూడ చౌరస్తా, ఆనంద్ నగర్ చౌరస్తాలతో పాటు పలు కాలనీలలోని రోడ్లపై నీరు నిల్వడంతో పాటు



డ్రైనేజీ మురుగు పొంగి పొర్లుతుంది. ఇంకా కృషినగర్ కాలనీ, రాజలక్ష్మి నగర్, మమతా నగర్ కాలనీలతో పాటు పలు కాలనీల్లో రోడ్లు వర్షం నీటితో నిండడంతో ఇంటి నుండి బయటకు వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆనంద్ నగర్ చౌరస్తా నుండి మన్సురాబాద్ వెళ్లే రహదారిలో గోపాలపురం కాలనీ వద్ద వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు నిలవడంతో చెరువును తలపిస్తుంది. బండ్లగూడ చౌరస్తా, ఆనంద్ నగర్ చౌరస్తాలలో రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



బండ్లగూడ చెరువు నుండి నాగోలు చెరువుకు..నాగోల్ చెరువు నుండి మూసికి వెళ్లేందుకుగాను ఎస్ఎన్‌డీపీ కింద బాక్స్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టినా సకాలంలో పూర్తి కాకపోవడంతో వరద నీరంతా నాగోలు చెరువు దిగువ ప్రాంతమైన వెంకటరమణ కాలనీ, మమతా నగర్ కాలనీల గుండా మూసికి వెళుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. ముంపు ప్రాంతాలకు వరద రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నాగోల్ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

చైతన్యపురి :



భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ అన్నారు. గురువారం ఆర్కేపురం డివిజన్ ఈస్ట్ యాదవనగర్ కాలనీలో వర్ష ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్దగోని వెంకటేష్ గౌడ్, కాలనీ ప్రధాన కార్యదర్శి రఘు పాల్గొన్నారు.

ఘనంగా టీఎన్జీవోస్ నాయకుల జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం సహా అధ్యక్షుడు ఎం.ఏ.ముజీబ్ జన్మదిన వేడుకలు గురువారం ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్, వివిధ యూనిట్ల అధ్యక్షా, కార్యదర్శులు.. జిల్లా కార్యదర్శి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షుడు కె.ఆర్. రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఒమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు వైదిక్ శస్త్ర, శంకర్, ముఖీమ్, శ్రీధర్, సీఆర్వో యూనిట్ కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పోస్ట్ కార్డు ఉద్యమం



నవతెలంగాణ- చైతన్యపురి

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా కార్డులను అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ ఉపాధ్యక్షుడు కటకం సుభాష్ డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎల్బీనగర్‌లో పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు సీఎం కేసీఆర్‌కు ఉత్తరాలు రాశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం అనేక పర్యాయాలు బహిరంగ ప్రకటన చేసినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. సొంత నివాసాలు లేక వేలాదిమంది జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య బీమా కార్డులను అందజేసి ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను వివరిస్తూ రాసిన పోస్ట్ కార్డులను ప్రగతి భవనంలో ఉన్న సీఎం కేసీఆర్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి. శ్రీనివాసరావు, బానాల మధుసూదన్, శ్రీకాకోల్ల రాజు, గట్ల రవీంద్ర, మట్టా అశోక్ గౌడ్, భగవంతురావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మలక్ పేటలోని ఎమ్మెల్యే నివాసంలో మన్సూరాబాద్ బీఆంఎస్ యువజన నాయకుడు జక్కిడి రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను భారీ గజమాల, శాలువాలతో సత్కరించారు. అనంతరం సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే కలిసి ఉన్న ఫోటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లా రెడ్డి, నర్రి వెంకన్న, జగదీష్ గౌడ్, బాలరాజు, రాంకోటి, నగేష్ యాదవ్, నవీన్, అఖిల్, శంకర్ రెడ్డి, రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు జన్మదిన వేడుకలు

ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలను టంగుటూరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ప్రవీణ్, ధన్ పాల్ గౌడ్, శ్రీధర్, శివాజీ కృష్ణ, అమర్నాథ్, జడ్జిస్ కాలనీ అధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జనార్ధన్



రావు, వీరాచారీ, ప్రసాద్, భూపాల్ రెడ్డి, కల్కీ వర్ధన్ రెడ్డి, అనిల్, రాజు పాల్గొన్నారు.

హస్తినాపురం :



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలను హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ గుప్త నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారగోని శ్రీని వాస్ యాదవ్, శేషగిరిరావు, సాయి యాదవ్, మహేష్ యాదవ్, నారాయణ చారి, విజయ్ కుమార్, సంగిపేట నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యపురి :



ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషి వలనే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు అన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం వారు ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్తా, డాక్టర్ రాజయ్య, హరినాథ్, ఓరుగంటి సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్యామ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ :



హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో గురువారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగోలు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్‌లు హాజరై ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకు నోటు పుస్తకాలను జ్ఞాపికంగా అందజేశారు. విషెస్ చెప్పిన వారిలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు యాదిరెడ్డి, రమేష్, సతీష్, యాదిలాలు, శంకర్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

'మణిపూర్‌లో శాంతి నెలకొల్పండి'



నవతెలంగాణ-హయత్ నగర్

మణిపూర్‌లో జరిగే మారణకాండను అరికట్టి, ప్రజల మధ్య నెలకొన్న మతాల పోరును నిలువరించి.. శాంతిని నెలకొల్పాలని ఎల్బీనగర్ క్రిస్టియన్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కాగడాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ వింగ్ నాయకులు విప్పర్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా వెలుగొందే మన దేశంలో ఈ మధ్య కొన్ని దుష్ట శక్తుల ప్రమేయంతో మణిపూర్‌లో అశాంతి నెలకొందని, వెంటనే రాష్ట్రపతి జోక్యం చేసుకొని..మణిపూర్ మంటలను ఆర్పడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దారుణాలపై కేంద్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ3 నిరసనలో ఎల్బీనగర్ క్రిస్టియన్ సంఘం సభ్యులు, కొంగరి నర్సింహా రావు, జైపాల్, నరేష్, శ్యామ్, సన్నీ రాజ్ కుమార్, సత్యం, జాన్, మేరీ, రెచెల్, వందన తదితరులు పాల్గొన్నారు.



'సమస్యలపై వినతి పత్రం అందజేస్తాం'

నవతెలంగాణ - ఎల్బీనగర్

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పరిధిలోని వరద నీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు గురువారం ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రేపు ఉదయం 10.30 గంటలకు అసెంబ్లీ సమీపంలోని అమరవీరుల స్తూపం దగ్గర సమావేశం కావాలన్నారు. కురుస్తున్న వర్షాల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టీనట్లు వ్యవహరిస్తుందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థులను కాపాడిన మున్సిపల్ సిబ్బంది



నవతెలంగాణ- మేడ్చల్

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మేడ్చల్ మండల పరిధిలోని వాగులు, వంకలు,చెరువులు పొంగి పొర్లుతున్నాయి.కాగా నీటి ప్రవాహం వలన మండల పరిధిలోని పలు గ్రామాలకు రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బహుళంతస్తుల భవనాలలో ఇటీవల చాలా హాస్టళ్లు వెలిసాయి. భారీ వర్షాల కారణంగా హాస్టల్స్ ఉండే భవనాల చుట్టుప్రక్కల మొత్తం 5 ఫీట్ల ఎత్తుతో కూడిన నీటి ప్రవాహం రావడంతో ఓ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులు అందులో చిక్కుకున్నారు. వెంటనే స్పందించిన మున్సిపల్ సిబ్బంది జేసీబీ,ట్రాక్టర్ సహాయంతో హాస్టల్ నుండి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజల ఇబ్బందుల దృష్ట్యా డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, లక్ష్మీనగర్, మంగాపురం కాలనీలలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి గురువారం పర్యటించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది కూడా అందుబాటులో ఉంటూ పని చేస్తున్నారన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కనుక ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులకు సూచించారు.



శాంపిళ్లను పరీక్షించిన తర్వాతే నీటిని సరఫరా చేయాలి

- జలమండలి ఎండీ దానకిశోర్
- క్షేత్ర స్థాయిలో పర్యటన

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జలమండలి ఎండీ దానకిశోర్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఆయన లక్డికాపూల్‌లోని నీలోఫర్ ఆసుపత్రి, బజార్ ఘాట్ ప్రాంతాలను అధికారులతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అధిక సంఖ్యలో శాంపిళ్లు సేకరించి పరీక్షించిన తర్వాత సరఫరా చేయాలన్నారు. క్లోరిన్ సైతం తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో క్లోరిన్ మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. కలుషిత నీరు సరఫరా కాకుండా అన్ని చర్యలూ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మరోవైపు రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మ్యాన్ హెూళ్లు ఉప్పొంగితే వెంటనే పూడిక తీయాలని సూచించారు. వాటి నుంచి తీసిన వ్యర్థాల్ని (సిల్ట్) వెంటనే అక్కడ నుంచి తొలగించాలని ఆదేశించారు. ఎంసీసీలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం వివరాలపై ఆరా తీశారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బంది రక్షణ దుస్తులు ధరించి పని చేయాలన్నారు. పని ప్రాంతాల్లో రక్షణ చర్యలు పాటించాలని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలకు కేటాయించిన ఎయిర్ టెక్ మిషన్లను సమర్థంగా వినియోగించుకోవాలని మేనేజర్లు, డీజీఎంలకు సూచించారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ (ఈఆర్టీ) సిబ్బంది సైతం అన్ని పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే ఈ సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలెవరూ వరద నీరు వెళ్లేందుకు మ్యాన్ హెూళ్లపై ఉన్న మూతల్ని తెరవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో ఎండీతో పాటు ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-1 అజ్మీరా కృష్ణ, సీజీఎం ప్రభు, జీఎం, డీజీఎం, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదేశాలు బేఖాతర్..!

- పురపాలకశాఖ కార్యదర్శి జారీచేసిన మెమోనే మాయం
- కమిషనర్‌కు పంపించకుండా దాచిపెట్టిన అధికారులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనే బేఖాతర్ చేశారు. పురపాలకశాఖ కార్యదర్శి నుంచి మెమోను బయటకు రాకుండా దాచిపెట్టారు. నెలరోజులకుపైగా మాయం చేశారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను తప్పుదోవపట్టించారు. పదోతరగతి మెమో టాంపరింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అదనపు కమిషనర్ (పరిపాలన విభాగం) పి.సరోజ, జాయింట్ కమిషనర్(పరిపాలన విభాగం) జయంత్‌రావులపై చర్యలు తీసుకోవాలని ఓ వ్యక్తి సీఎం ముఖ్యసలహాదారులు సోమేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆయన నిబంధనల ప్రకారం సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి పంపించారు. ఈ లెటర్‌ను పరిశీలించిన పురపాలకశాఖ సదరు అధికారులపై వచ్చిన ఆరోపణలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ శాఖ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి 19జూన్ 2023న జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు మెమో నెం.8678 జారీచేశారు. కానీ ఈ మెమోను బయటకు రాకుండా సదరు అధికారులు దాచిపెట్టారు. ఇదే కాదు సదరు అధికా రులపై ఉన్న ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని గతంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేక నోటీసులు, మెమోలను సైతం దాచిపెట్టినట్టు విమర్శలూ లేకపోలేదని యూనియన్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై కమిషనర్ రోనాల్డ్‌రోస్ దృష్టి సారించడంతోపాటు ఎంతో మంది ఉద్యోగులకు ప్రమోషన్లు రాకుండా అడ్డుకుంటున్న ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలని యూనియన్ నేతలు, బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.



అద్భుతమైన ప్రదర్శన....

- వెంపడప్ప లక్ష్మి 'స్వతంత్ర ప్రవేశం' నిర్వహించిన నిష్రింకల డ్యాన్స్ అకాడమీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతిభావంతురాలైన కూచిపూడి నర్తకి వెంపడప్ప లక్ష్మి అద్భుతమైన విజయాలు, ప్రయాణాన్ని స్మరించుకోవడానికి సంధ్యా రాజు స్థాపించిన నిష్రింకల డ్యాన్స్ అకాడమీ 'స్వతంత్ర ప్రవేశం' శీర్షికతో కార్యక్రమాన్ని నిర్వహించారు. రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ సుచిత్రా ఎల్లా, పద్మశ్రీ అవార్డ్ గ్రహీత, ప్రఖ్యాత భరతనాట్య విద్వాంసురాలు లీలా శాంసన్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా ఆర్ష విద్యా మందిర్ చైర్, రామ్‌కో సీఎస్ఆర్ డైరెక్టర్ నిర్మల రాజా, హైదరాబాద్ యూనివర్శిటీలో కూచిపూడి ఎక్స్‌పోనెంట్, హెచ్ఓడీ డాక్టర్ అనురాధ తడకమల్ల (జొన్నలగడ్డ), టెలివిజన్ వ్యాఖ్యాత, నటి ఝాన్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిష్రింకాల డ్యాన్స్ అకా డమీ వ్యవస్థాపకురాలు సంధ్యారాజు మాట్లాడుతూ తన విద్యార్థి లక్ష్మి వెంపడప్ప ప్రదర్శన అద్భుతమైందని, ఎంతో ఆనందం కలిగించిందన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతీఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన వారు మాట్లాడారు. నిష్రింకలా డ్యాన్స్ అకాడమీ ప్రవేశపెట్టిన స్వతంత్ర ప్రవేశం అనే వినూత్నమైన వేడుక శాస్త్రీయ నృత్య ప్రపంచంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని అభిప్రాయపడ్డారు. సాంప్రదాయ రంగప్రవేశం వలె కాకుండా, కూచిపూడి ప్రపంచంలో ఆర్థికంగా స్వతంత్రంగా, సజనాత్మక కళాకారుడిగా అడుగు పెట్టడానికి మంచి అనుభవజ్ఞుడైన, పరిణతి చెందిన విద్యార్థి తమ గురువు నీడ నుండి ఉద్భవించిన క్షణాన్ని ఇది జ్ఞాపకం చేస్తుందన్నారు. ఈ రోజు, ఆమె నిష్రింకలలో ఫ్రీలాన్స్ డ్యాన్సర్‌గా, పూర్తి సమయం ఉపాధ్యాయురాలిగా మాత్రమే కాకుండా ఆన్‌లైన్ తరగతుల ద్వారా అంతర్జాతీయ విద్యార్థులకు తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. ఆమె స్ఫూర్తిదాయకమైన ప్రయాణం కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరి హృదయాలను తాకిందని అభిప్రాయపడ్డారు.



ఇటీవల ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ దొంత్రే గౌ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గౌ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి కమిషనర్ రోనాల్డ్ రోజ్ ను కమిషనర్ ఛాంబర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

IN THE COURT OF THE M.A.C.T-CUM-XXVII ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURTS, AT : SECUNDERABAD
I.A. NO: 756 of 2022
O.P NO: 458 of 2018

Between :-
Gyara Ramulu (DIED) & Others
Vs.
Enugu Sujith Reddy & others

NOTICE

To
R3. Tutukur Sai Reddy S/o, Bheem Reddy, Aged about 18 years, Occ: Driver, Ro. H.No.3-105/5/1, Sri Laxmi nagar Colony, Boduppal, Medipalli, Hyderabad, Telangana.

WHEREAS the Petitioner has filed the above case against you for compensation under M.V Act and Rules and the same is posted for your appearance on **22-08-2023**.
Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in your person or through your Advocate on the said date, otherwise, the matter will be decided in your absence

// BY ORDER //
M/s P. Srinivas,
M.Dhanalakshmi,
N.Raju Naik,
K Senha,
Advocates.
COUNSEL FOR THE PETITIONERS
H.No.6-18/1,"SHREE" NIVAS, Sreeram Nagar Colony, Anupuram, Kapra, ECIL, Hyderabad-500 062 Mobile: 9246365011.

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM DISTRICT JUDGE: MAHABUBNAGAR
MV O .P. No. 218 of 2021

Between:
Tunkal Narsimha **....Petitioner**
And
John Prasad and others **......Respondent**

NOTICE

TO,
G.John Prasad S/o G Nagabhushnam, Aged:Major,Owner cum Driver of Motor Car bearing no TS 08 GR 9123,R/o H.No:215,Surya Nagar,Old Alwal,Malkajgiri,Medchal,Hyderabad. **......Respondent No.1**

Take notice that the above O.P. filed for compensation under section 166 of M.V.Act,1988 against you and another and it is posted on 18/08/2023 for your appearance,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble Court on 18/08/2023 at 10;30 AM the petition will be decided ex-party

"By the order of the Court"
G.Karthik
B.Tech.,LL.B,
Advocate,
H.No.7-4-5/2,
Venkateshwara colony,
Mahabubnagar.

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM III ADDL DISTRICT JUDGE: MAHABUBNAGAR
MV O .P. No. 38 of 2021

Between:
Mahaboob Pasha **....Petitioner**
And
Repalle Kiran Kumar and others **......Respondent**

NOTICE

TO,
Repalle Kiran Kumar S/o R Laxmanna, Aged;Major,Driver of Car bearing no TS 09 EQ 4433,R/o H.No:1-9-286/2/4/c/1, Flat No:406,Janapriya Costle,Ram Nagar,Musheerabad,Hyderabad. **......Respondent No.1**
Sarala Kumari Katikala S/o R Kiran Kumar,Aged;Major,Owner of Car bearing no TS 09 EQ 4433, R/o H.No;1-9-286/2/4/C/1,Vidya Nagar,Ramnagar Gundu,Hyderabad **......Respondent No.2**

Take notice that the above O.P. filed for compensation under section 166 of M.V.Act,1988 against you and another and it is posted on 18/08/2023 for your appearance,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble Court on 18/08/2023 at 10;30 AM the petition will be decided ex-party

"By the order of the Court"
G.Karthik
B.Tech.,LL.B,
Advocate,
H.No.7-4-5/2,
Venkateshwara colony,
Mahabubnagar.

IN THE COURT OF THE HON'BLE XVII ADDITIONAL SENIOR CIVIL JUDGE:: CITY CIVIL COURTS ::ATHYDERABAD
ORIGINAL SUIT NO.245 OF 2014

Between:
Smt.C.Pushpa Yadav. ... Petitioner/Plaintiff
AND
Sri M.Sanjeeva Reddy and others. ... Respondents/Defendants

To,
The Defendant No.23.
Smt. Surekha Reddy, W/o Sriram Reddy & D/o Late M. Narender Reddy, aged about 37 yrs, Occ: Housewife, R/o. H.No.12-2-425, Priya Colony, Gudimalkapur, Hyderabad- 500 028.

Please take notice that, the Plaintiff has filed the above suit for seeking perpetual injunction against Defendant No.1 and others. Hence you are required to appear before the Hon'ble XVII Additional Senior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 3rdday of August 2023, at 10.30 a.m., as otherwise the said Suit would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE XVII ADDITIONAL SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,**
Advocates.
COUNSEL FOR THE PLAINTIF.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT : L.B.NAGAR.
I.A.No. 478 OF 2022
IN
O.S.No. 1217 OF 2022

BETWEEN:-
Smt.Thoorpati Sujatha, W/o. Shiva Kumar, Aged about: 28 years, Occ: House wile, R/o H.No:8-3-107/17, Devi Nagar, Nandanavanam, Meerpet, K.V.Ranga Reddy District ....Plaintiff
AND
Navaru Bal Reddy & Others .....Defendants 1 to 3

To,
D-1) Navaru Bal Reddy, S/o.Narasimha Reddy, Aged about: 49 years, Occ: Business, R/o.H.No:19-179, Rajiv Gruha Kalpa, Almasguda Village, Balapur Mandal, Ranga Reddy District-500058 ...Defendant No. I

Please take notice that the Plaintiff herein has filed the Suit for Perpetual Injunction against you No.1 to 3. The suit is stands posted to 10-08-2023 for appearance of Defendant No. 1 present before the Hon'ble II Addl. Junior Civil Judge at L.B.Nagar on **10-08-2023** at 10:30 am, either in person or through an advocate, failing which the Hon'ble Court shall proceed to determine the matter exparte.

//BY ORDER OF THE COURT//
Y. MALLESHAM B.A., LL.B.
Y. VISHNU TEJA B.A., LL.B.
ADVOCATES
H, No: 5-3-4P. No: 17 NP, Road No: 2, Andhra Kesarl Nagar, Vansthalipuram, Hyderabad- 500070. T.S.
Cell: 9494277787, 9849456091

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT. AT: HYDERABAD
I.A No.495 of 2022
In
O.S No. 2563 of 2022

Between
O Sarla .....Petitioner /Plaintiff
AND
K Kalavathi & others ....Respondent /Defendants

To
R1. K Kalavathi w/o Late K Yadaiah Aged about 72 Yrs Occ House wife R/o H.No. 18-4-798/10/A/B, Gandhinagar, Falaknuma, Hyderabad
R3. K Vinay Kumar S/o K Venu Gopal Aged about 26 yrs, Occ Business R/o H.No. 18-4-796/10/A/B, Gandhinagar, Falaknuma, Hyderabad

Take notice that the Plaintiff herein namely O Sarala has filed the above Suit for Partition and separate possession before the Hon'ble Court and the same is posted to 11.08.2023 for your appearance Hence you are hereby called upon to appear either in person or through Advocate on 11.08.2023 at 10 30 AM before the Hon ble Court lest the matter would be decided as per law

By order of Court
M.Vidya Sagar
Advocate
H No 13-6-460/115, Maheshnagar, Gudimalkapur, Hyd
Mobile No 99480-46972

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM IV ADDL DISTRICT JUDGE: MAHABUBNAGAR
MV O .P. No. 212 of 2021

Between:
Chettikindla Govardhan and another **....Petitioner**
And
Anandam Maddela and others **......Respondent**

NOTICE

TO,
Anandam Maddela S/o M Chennakistaiah,R/o H NO;37/17, Rajivgruhakapla,Annojiguda,Ghatkesae Mandal,Medchal **......Respondent No.1**

Take notice that the above O.P. filed for compensation under section 166 of M.V.Act,1988 against you and another and it is posted on 18/08/2023 for your appearance,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble Court on 18/08/2023 at 10;30 AM the petition will be decided ex-party

"By the order of the Court"
G.Karthik
B.Tech.,LL.B,
Advocate,
H.No.7-4-5/2,
Venkateshwara colony,
Mahabubnagar.

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT. AT: HYDERABAD
O.S No. 2563 of 2022

Between
O Sarla ....Plaintiff
AND
K Kalavathi & others ....Defendants

To
R1. K Kalavathi w/o Late K Yadaiah Aged about 72 Yrs Occ House wife R/o H.No. 18-4-798/10/A/B, Gandhinagar, Falaknuma, Hyderabad
R3. K Vinay Kumar S/o K Venu Gopal Aged about 26 yrs, Occ Business R/o H.No. 18-4-796/10/A/B, Gandhinagar, Falaknuma, Hyderabad

Take notice that the Plaintiff herein namely O.Sarala has filed the above Suit for Partition and separate possession before the Hon'ble Court and the same is posted to 11.08.2023 for your appearance Hence you are hereby called upon to appear either in person or through Advocate on 11.08.2023 at 10 30 AM before the Hon ble Court lest the matter would be decided as per law

By order of Court
M.Vidya Sagar
Advocate
H No 13-6-460/115, Maheshnagar, Gudimalkapur, Hyd
Mobile No 99480-46972

IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDG CITY CIVIL COURTS : AT HYDERABAD
O.S.NO.889 of 2019

Between:
M/s Union Bank of India, Hyderabad Main Branch, Siddamberbazar, Hyderabad., Rep by its Branch Manager Mr.RK Mishra S/o Mishra, R/o.Hyderabad. ....Plaintiff
AND
G.S.Padmanabha Raju .....Defendant

To
G.S.Padmanabha Raju, S/o. SR Gottumukkala Aged about 48 years, Occ: Business, R/o. Plot No.132, Sai Nilayam, Cyber Hills, Gachibowli, Hyderabad-500032 ...Defendant

Please take notice that the plaintiff/Bank filed above suit against you for recovery of Rs.9,54,332/- together with interest thereon along with costs. The suit is posted to 18-08-2023 for your appearance. You are required to appear before the Hon'ble Court on 18-08-2023 at 10-30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

//BY ORDER OF THE COURT//
N.V.SUBBA RAJU
ADVOCATE
6-4-471, Krishna Nagar Colony, Opp: Gandhi Hospital, Bholakpur, Secunderabad - 500 080
Ph: 64515178, 9246580178

IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 3455 OF 2023

Between:
1. Smt Dharani Ratna Kumari W/o late Dharani Phanender Rao,Aged about: 68 years, Occ: Household,
2. Dharani Venkata Harish S/o late Dharani Phanender Rao,Aged about: 45 years, Occ: Business,
2. Dharani Sandeep S/o late Dharani Phanender Rao,Aged about: 44 years, Occ: Advocate,All R/o H.No. 1-9-630/1/1, Vidhyanagar,Opp J.P. Residency, Hyd. ...Plaintiffs

And

1. The Tahasildhar, Musheerabad Mandal,Musheerabad, Hyderabad (Dist).
2. All Concerned ...Defendants

Please take notice that the above Plaintiffs have filed above suit against you for status declaration that they are the legal heir of deceased Late Dharani Phanender Rao S/o D.Venkoba Rao and the said case is stands posted on 11-08-2023 for your appearance. So if anybody have any objection for the same may appear before above Hon'ble Court on 11-08-2023 by 10.30 A.M by person or through advocate otherwise the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
Bavandla Satyanarayana
M.Shekar
Advocates
Off :Flat No. 110, H.No. 11-1580, Street No.8,Classic Residency, Mylargadda,Chilkalguda, Secunderabad .9848070554.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS, AT : HYDERABAD
O.S. No. 1064 of 2023

Between:
Canara Bank, Seetharambagh Branch, Hyderabad .....Plaintiff
And
Sri Vadthya Rakesh Naik and another ....Defendants

To
1.Sri Vadthya Rakesh Naik S/o V.Ravinder Naik, aged about 22 years, Occ: Business, R/o H. No. 22-8/2, Vinayaka Hills, Khan Sab House, Almasguda, Badangpet, R.R. Dist-500058. PH NO: 9542745191.
3.Sri Vadthya Ravinder Nayak S/o Vadthya Laxma, aged about 40 years, Occ: Business, R/o Plot No.812, Vinayaka Hills,Almasguda, Badangpet, R. R. Dist-500058. PH NO: 9666696870.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.18,75,278/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 08th August, 2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No: 2/P
Road No'4. SRL Colony.
Kothapet, Hyderabad

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, R.R DISTRICT, AT: CHEVELLA
O.S No. 613 of 2022

Between:
G. Vittalaiah & 5 others ...Plaintiffs
AND
1. The Tahsildar Shabad (M), R.R. District
2. All Concerned ...Defendants

The above case is filed by plaintiffs herein seeking a decree from Hon'ble Junior Civil Judge, R.R District, at: Chevella, to declare them as the Legal Heirs of Late Sri G. Ramaiah, who is protected Tenant of schedule of property.

That the above case is posted to 18-08-2023 before the Hon'ble Junior Civil Judge, at: Chevella and if anybody is having any interest/claim over the relief claimed by plaintiffs, they may appear on the above mentioned date, before the above mentioned Court at 10:30 A.M, either in person or through Counsel and, in the absence of any such objections, the Hon'ble court shall proceed further and pass appropriate orders.

SCHEDULE OF PROPERTY

All that Land admeasuring Ac 32-26 Gts in Sy No. 80, Situated at Nagarkunta (V), Shabad (M), Ranga Reddy District

// BY ORDER OF THE COURT //
Sd/-
M/s. L. HARISH
ADVOCATE
Tel.: 9948323614
Flat No. 102, 1st Floor,
H.No. 2-2-1105/37/D, Tilaknagar,
New Nallakunta, HYDERABAD-44.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO.01 OF 2022
IN
O.S.NO.336 OF 2019

BETWEEN:
R.Ram Mohan and another ...Petitioners/Petitioners/ Defendant No.7 and 8
AND
M/s. Sai Venkateshwara Crushers, Rep by its Partner Masuram Chandrakala and others ...Respondents/Respondent No.1 to 9/ Plaintiff & Defendant No.1 to 6, 9 and 10

NOTICE

To
R-2. S. Bikshamaiah, S/o. Yadagiri, Aged about 50 years, 175, Prashasan Nagar, Road No. 16, Jubilee Hills, Hyderabad.
R-3. Sangam Rajeshwari, W/o. S. Bikshamaiah, aged about 40 years, 175, Prashasan Nagar, Road No. 16, Jubilee Hills, Hyderabad.
R-4. Paidepally Madhukararao, S/o. P. Krishanarao, aged about 49 years, Flat No.110, D4 Block, Somajiguda, Hyderabad-500029.
R-5. Paidepally Suhasini, W/o. Madhukararao, aged about 43 years, Flat No. 110, D4 Block, Somajiguda, Hyderabad-500029.
R-6. Masuram Jawahar, S/o. M. Narasaiah, aged about 43 years, Flat No. 110, D4 Block, Somajiguda, Hyderabad-500082.
R-7. Sangam Nihar Kumar, S/o. S. Bikshamaiah, aged about 22 years, 175, Prashasan Nagar, Road No. 16, Jubilee Hills, Hyderabad.
R-8. Yerraguntla Venkata Ramana Kumar, S/o. Y. Subramanya Sarma, aged about 48 years, Business, 16-11-578/A33, Gaddi Annaram, Behind Red Cross Home, P & T Colony, Saroor Nagar, Dilsukhnagar, Hyderabad.
R-9.Palasam Sathyanarayana, S/o. Chinna Jaggaiah, aged 41 years, Business, R/o. M.Thurkapally, Valigonda Mandal, Yadadri Bhuvanagiri District.

That the above case posted on 29-08-2023 for your appearance and in case, if you the above addressees herein fail to attend before the above said court in the above said case on 29-08-2023 at 10.30AM, the matter will be decided exparte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
G.SREENIVAS REDDY
Advocate,Bhongir.
Cell:9848411034.

IN THE COURT OF HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 3535 OF 2023

Between:
1. Smt Challa Lakshmi Kanaka Durga W/o late Challa Bhaskar Rao, Aged about: 86 years, Occ: Household,
2. Sri Challa Rajaram S/o late Challa Bhaskar Rao,Aged about: 66 years, Occ: Pvt. Employee,
3. Sri Challa Kameswar Rao S/o late Challa Bhaskar Rao,Aged about: 63 years, Occ: Pvt.Employee,
4. Sri Challa Sreenivasa Rao S/o late Challa Bhaskar Rao, Aged about: 60 years, Occ: Retd Employee,
5. Sri Challa Ramakrishna S/o late Challa Bhaskar Rao,Aged about: 57 years, Occ: Pvt. Employee,All R/o 147/2RT, LIGH, Vijaya Nagar Colony, Near St Ann's High School, Asif Nagar, Hyderabad. ...Plaintiffs

(The plaintiff No. 2 and 3 are being represented by their GPA holder plaintiff No.5)

And

1. The Tahasildhar, Asif Nagar Mandal, Asif Nagar, Hyderabad (Dist).
2. All Concerned ...Defendants

Please take notice that the above Plaintiffs have filed above suit against you for status declaration that they are the legal heir of deceased late Challa Bhaskar Rao S/o Challa Kameshwar Rao and the said case is stands posted on 18-08-2023 for your appearance. So if anybody have any objection for the same may appear before above Hon'ble Court on 18-08-2023 by 10.30 A.M by person or through advocate otherwise the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
Bavandla Satyanarayana
M.Shekar
Advocates
Off :Flat No. 110, H.No. 11-1580, Street No.8,Classic Residency, Mylargadda,Chilkalguda, Secunderabad .9848070554.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT:HYDERABAD
O.S.No 3472 of 2023

Between:
1. Meera Vedre,
W/o. (Late) Kethireddy Vidyasagar Reddy, Aged about 61 years, Occ: Housewife,
2.Anil Kethireddy,
S/o. (Late) Kethireddy Vidyasagar Reddy, Aged about 38 years, Occ:Doctor,
Both are residents of Plot No.28-V-1, Opp. to Biological Evens Guest House, Road No. 10-C, Jubilee Hills, Hyderabad, Telangana .....Plaintiff

And

1.The Tehsildar,
(M.R.O), Shaikpet Mandal,
Hyderabad..
2. All Concerned .....Defendants

To,
All Concerned

Whereas the above named plaintiffs filed the above suit against you for declaration as legal heir of late. Kethrireddy Vidyasagar Reddy, who was expired on 24-10-2022, the same is stand posted on **11-8-2023** for your appearance at 10.30 A.M before this Hon'ble court either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// BY ORDER OF THE COURT//
B.V.Srinivasa Rao
Masai Ramesh
Advocates
H.No. 1-11-99, to 101, Lane No.5, Sai Bandari Shamlal Building, Begumpet, HYDERABAD- 50016
Ph.No. 9849574424

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No. 3493 OF 2023

Between:
1. Kurapati Kiranmayi, W/o Late Kurapati Anjaneya Raju Aged about 34 years, Occ: Housewife,
2. Kurapati Sri Maha Lakshmi, D/o. Late Kurapati Anjaneya Raju, Aged about 12 years, Occ: Student
3. Kurapati Amrutha, D/o. Late Kurapati Anjaneya Raju, Aged about 10 years, Occ: Student All are R/o. H.No. 8-2-686/34/A, NBT Nagar, Road No.12, Banjara Hills, Hyderabad, TS-500 034. ...Plaintiffs

AND

1. Mandal Revenue Officer, Khairatabad, Hyderabad.
2. All Concerned ...Defendants

To,
All Concerned

Please take notice that the above named plaintiffs have filed the above suit seeking to declare them as legal heirs of Late SRI KURAPATI ANJANEYA RAJU and the same is posted to 17-08-2023 for your appearance before the said Hon'ble Court at 10.30 AM. Any person or persons who have interest in the above suit may implead themselves in the aforesaid suit as legal heir(s) of Late SRI KURAPATI ANJANEYA RAJU may enter their appearance either in person or through their counsel along with documentary proof, failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- M/s. G. RADHA KRISHAN,
K. RAVI KANTH,
J. VIJAY KUMAR,
R. VENKAT DAS,
Advocates & Associates,
O/o. Flat No. 203, 2 nd Floor, Sai Plaza, D.No. 1-424 to 426, Above Union Bank of India, Mettuguda, Secunderabad-500017.
Cell : 9866 070 070

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE AT :: SECUNDERABAD
OS NO 570 OF 2023

BETWEEN :-
DS PURENDRA NATH & OTHERS .....PLAINTIFFS
AND
THE THASHILDAR, SECUNDERABAD & OTHERS .....RESPONDANTS

TO
ALL CONCERNED (DEFENDANT NO. 2)

Whereas the above named plaintiffs have filed the above suit for declaration of legal heirs. You are hereby summoned to appear in this court in person or by a pleader on **27-09-2023** at 10.30 'O' Clock, failing which the matter will be heard and determined in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
Dr. Anand Raju
+91 9640671501
Advocate
M/s. KVR LAW FIRM
H.No. 8-3-318/A-6/2, 3rd Floor, Abdullah Khan Building, Pillar No. C-1482, Yousufguda, Hyd-73. (TS)
Call: +91 9581199667

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR
O.S.No. 439 of 2023

Between :
Jakka Aparna Laxmi Kanaka Durga W/o. J.Venkateshwarlu, D/o. late Patthi Vinod Kumar,Aged about 47 years, Occ: Housewife,R/o. H.No. 10-10-170/601, Sri Sai Nagar,Peerzadiguda Village, Uppal Mandal,Medchal Malkajgiri District - 500094. ...Plaintiff

AND

1. Patthi Vedavathi W/o. late Patthi Vinod Kumar,Aged about 69 years, Occ: Housewife,C/o. Vanta Shala, SV Complex, 1-4-180/87,SBO Colony, H.T.Lane, Sainikpuri,Secunderabad - 500094.
2. Chilankuthi Swarna Laxmi W/o. C.Jayanth MohanD/o. late Patthi Vinod Kumar,Aged about 45 years, Occ: Housewife,C/o. Vanta Shala, SV Complex, 1-4-180/87,SBO Colony, H.T.Lane, Sainikpuri,Secunderabad - 500094.
3. Duggala Prasanna Laxmi W/o. D.Narayana Swamy D/o. late Patthi Vinod Kumar,Aged about 42 years, Occ: Housewife,R/o. III Floor, Manoj Mansion, H.No.16-11-20/4/11/68,Plot No.68, Malakpet, Hyderabad
4. The Tahsildar Hayathnagar Mandal, R.R.District.
5. All Concerned ...Defendants

To
All concerned

NOTICE

Whereas the above named plaintiff and Defendant No.1 to 3 as Legal Heirs of Late Patthi Vinod Kumar S/o. late Patthi Siddha Murthy, who died on 09-01-2022 in the above suit and in respect of the suit schedule properties i.e

SCHEDULE 'A'PROPERTY

All that piece and parcel of the House bearing No.127 in Category LIG in Phase I of Vanasthalipuram Residential Complex in Survey No.201 of Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy Districtadmeasuring total 125.00 Sq.Mtrs., equivalent to 150.00 Sq. Yards,is bounded by:North : House No.B.126 LIG
South : House No.B.128 LIG
East : House No.B.112 LIG
West : 6 Mtrs., Wide Road

SCHEDULE 'B'PROPERTY

All that the undivided 1/28th share, out of land admeasuring 1000 Sq.Yards equivalent to 836 Sq.Mtrs., situated at Plot No.20, Survey No.167 of Kukatpally Village, Ranga Reddy District,is bounded by:North : Plot Nos.27 and 28
South : 30' wide road, East : Plot No.19
West : Plot No.21

and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 09.08.2023 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //
(J.V. RAMANA MURTHY)
Advocate
1-5-652/A, Road No.7,
New Maruthi Nagar, Kothapet
Hyderabad-500035
Mobile No.9642221152

హెపటైటిస్ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

అపోలో డాక్టర్ల హెచ్చరిక

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా ఆ వ్యాధిపై క్రియాశీలకమైన చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని అపోలో డాక్టర్స్ విజ్ఞప్తి చేశారు. కొంత మందికి ఫ్యాటీ లివర్‌వ్యాధి, ఆల్కహాల్‌కు సంబంధించిన కాలేయవ్యాధి, వైరల్ హెపటైటిస్ వంటి కాలేయ వ్యాధుల గణనీ య మైన పెరుగు దలకు దారితీసిందని సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, హెపటైటిస్ డాక్టర్ భరత్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ శారీరక కదలికలు తక్కువగా ఉండే జీవనశైలి అధిక కేలరీలు, ప్రాసెస్ చేస్తున్న ఆహార వినియోగం ,ఆల్కహాల్ అధిక వినియోగం, అధికంగా బరువు పెరుగుదలకు కాలేయ సమస్యలకు దోహదం చేస్తున్నాయి. మధు మేహం, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు కాలేయం ఆరోగ్యస్థితిని మరింత దిగజార్చుతాయన్నారు. ఇది కాలేయ వైఫల్యం, క్యాన్సర్ వంటి తీవ్రమైన పరిణా మాలకు దారి తీస్తున్నదని, ముఖ్యమైన ఈ ఆరోగ్య స మస్యలను ప్రస్తావిస్తూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా సరైన శరీర బరువును తగ్గించుకోవచ్చని ఇలా చేయడం వల్ల కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని



అన్నారు. హెపటైటిస్ వైరస్‌ల కోసం స్క్రీనింగ్ చేయించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞ ప్తిచేశారు. హెపటైటీస్ బి నివారణకు ముందస్తు టీకాలు వేయించుకోవాలని సిఫార్సు చేశారు. హెపటైటీస్ సి అందుబాటులో ఉన్న అత్యంత ప్రభావవ ంతమైన యాంటీవైరల్ మందులతో తగ్గుతుందన్నారు.



భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా డివిజన్ పరిధిలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు అస్లం,ప్రవీణ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అడక్‌మెంట్

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్‌బోర్డు తిరుమలగిరిలో వర్షాల కారణంగా కూలిన బాధితులను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మెన్ శ్రీ గణేష్ గురువారం పరామర్శించారు. జీవన్, క్రిస్టి, మార్తమ్మ కూలిన ఇండ్లను శ్రీ గణేష్ సందర్శించారు. అనంతరం బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాకేష్, శ్రీకాంత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బియ్యం పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈసారి ప్రజలు బుద్ధి చెబుతారని బీజేపీ సీనియర్ నాయకురాలు, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి పేర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అడ్డగుట్టలోని మొండి బండనగర్‌లో కూలిన గుడిసెలను ఆమె గురువారం సందర్శించారు. బాధితులను పరామర్శించి రైస్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం కార్తీక రెడ్డి మా ట్లాడుతూ తెలంగాణ వస్తే తమ బ్రతుకులు మారుతాయని అనుకున్న ఎంతో మంది నిరుపేద ప్రజల జీవితాల్లో ఆవగింజ అంత మార్పుకుడా రాకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మహేష్, ఉదయ్, కళావతి, కుమార్, మంద సురేష్, పాల్గొన్నారు.

వనమ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదు

ఎమ్మెల్యే తీసుకున్న జీతభత్యాలకు ఎవరు బాధ్యులు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కొత్తగూడెం నియోజకవర్గంలో వనమ వెంకటేశ్వర్‌రావు ఎమ్మెల్యే ఎన్నిక చెల్ల దని, నాలుగున్నర సంవత్సరాల తర్వాత రాష్ట్ర హైకోర్టు తీర్పు చెప్పిందని, ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎమ్మెల్యే అనుభవించిన హెూదా, ఎమ్మెల్యే తీసుకున్న జీతబ˘త్యాలకు ఎవరు బాధ్యులని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రశ్నించారు.హెూదా కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన డబ్బులు, జీతభత్యాలు లెక్క గట్టి ఎమ్మెల్యే వద్ద రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థు లు నామినేషన్ పత్రంతో పాటు వారి ఆస్తులు, ఆదా య వివరాలు ఎన్నికల అధికారికి తెలియజే యాలనేది ఎన్నికల చట్ట ప్రకారం నిబంధన ఆ నిబంధ నను అనుసరించి రాజకీయ నాయకులు నామినేషన్లు వేస్తారన్నారు.రెండు రోజుల తర్వాత ఎన్నికల అధికారులు పరిశీలన చేసి నామినేషన్ల చెల్లుబాటుపై ప్రకటన చేస్తారని గుర్తు చేశారు.ఎన్నికల అధికారులు కేవలం నామినేషన్ పత్రాన్ని మాత్రమే పరి శీలించి ఎన్నికలలో నిలబడే అర్హత ప్రకటిస్తా రని, మరి నామినేషన్‌తో పాటు అభ్యర్థులు ఇచ్చిన ఆస్తులు, ఆదాయాలపైఏలాంటి చర్యలు లేకుండా భద్ర పర్చటమే వారి పని అయితే అభ్యర్థుల నుండి ఆస్తులు, ఆదా యాలపై వివరణ అడగడం ఎందు కని ఆయన ప్రశ్నిం చారు. ఎన్నికల కమీషన్, అధికా రులు యాం త్రికంగా కాకుండా చట్టబద్ధంగా వారి విధులు నిర్వర్తి ంచాలని, అలా చేయకపోవటం నేరమని, ఇలాంటి చర్యలపై ఎవరిని శిక్షించాలని ఆయన ఎన్నికల కమీషన్‌ను ప్రశ్నించారు.

గోషామహల్ ఎమ్మెల్యే అభ్యర్థిపై అధిష్టానానిదే తుది నిర్ణయం

గోల్కొండ జిల్లా బీజేపీ నాయకులు వెల్లడి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గోషామాల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యేగా అధిష్టానం ఎవరు పేరును ఖరారు చేయలేదని గోషామాల్ నియోజకవర్గ కార్పొరేటర్లు, గోల్కొండ జిల్లా బీజేపీ ముఖ్య నాయకులు తెలిపారు. ఈ మేరకు గురువారం గౌలిగూడలోని గోల్కొండ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రఘునందన్ యాదవ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు పాండు యాదవ్. గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్. బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్ శంకర్ యాదవ్. గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్ సింగ్‌లు మాట్లాడుతూ.. బిజెపి పార్టీలో చేరే వాళ్ళకి అధిష్టానం ఎటువంటి హామీలు ఇవ్వదని, పార్టీ



సిద్ధాంతాలు నచ్చి చేరే వారిని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని చెబుతుందని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న గ్లోబల్ ప్రచారాలను నమ్మి కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెందవద్దని వెల్లడించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కృష్ణ, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, రమేష్, రమేష్, వి.గోపాల్, డి నరహరి, రామ కృష్ణ (కట్టప్ప)బి సంతోష్. అనిల్ యాదవ్. సందీప్ సింగ్. సుధాకర్. నటరాజ్. తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మణిపూర్ లాంటి కుట్రలకు ఆజ్యం పోస్తున్న బీజేపీ

డాక్టర్ కరాటే రాజు నాయక్

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో ఉన్న లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలని బీజేపీ ఎంపీ సోయంబాపురావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం అదేవిధంగా మణిపూర్ తరహాలో పోరాటం చేస్తామని చెప్పడం ప్రజాస్వామ్య దేశంలో సిగ్గు చేటని ఇలాంటి కుట్రలు చేస్తున్న ఎంపీని భర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓయూ జాక్ చైర్మెన్ గిరిజన చైతన్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కరాటే రాజు నాయక్ డిమాండ్ చేశారు. బీజేపి పార్టీ అండదండలతోనే ప్రశాంతంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణలకు తెరలేపారని, ఒకవైపు యావత్ దేశం బీజేపీ పాలిత మణిపూర్ మారణ హెూమంపై స్పందిస్తుంటే సోయం బాబురావు మాత్రం ఇక్కడ అటువంటి మరణ హెూమం తెలంగాణలో సృష్టిస్తామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. బీజేపీ పార్టీలో ఉన్న లంబాడీ రాజకీయ నాయకులు వెంటనే రాజీనామా చేయాలని హెచ్చరించారు. సోయం బాబురావు వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ సోయం బాపు రావును భర్తరఫ్ చేసి బీజేపీ నుండి సస్పెండ్ చేయకపోతే బీజేపీ పార్టీని తాండలనుండి తరిమి కొడుతామని హెచ్చరించారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.సమ్ కోశాయ్‌ను కలిసిన పాలాస శంకర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నూతనంగా హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్య తలు చేపట్టిన జస్టిస్ పి.సమ్ కోశాయ్‌ను హైకోర్టు న్యాయవాది పొలసశంకర్ గురువారం మర్యాదపూర్వ కంగా కలిసి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-కంటోన్మెంట్



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీవర్షాల 7వ వార్డులోని శాస్త్రినగర్, ముత్యాలమ్మగుడి ప్రాంతాలలో పాత ఇండ్లలో పైకప్పు కూలి పలువురు ఇబ్బందులకు గురువుతున్నారు. గురువారం బాధితులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మెన్ క్రిశాంక్ దృష్టికి తెలుపగా, వెంటనే ఆరిఫా జీవన్, రేణుక కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేశారు. 3కుటుంబాలకు సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తామని, గృహలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత, అర్హత ఉన్న కుటుంబాలకు పథకం మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు మాజీ బోర్డు సభ్యుడు పి.శ్యామ్ కుమార్, సాయికుమార్, రాకేష్, గణేష్, శేఖర్, జెస్టిన్ పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటన



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి కార్పోరేటర్ హేమ గురువారం లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ సామల హేమ అధికారులతో కలిసి బ్రాహ్మణ బస్తీలో పర్యటించారు. రాత్రి నుండి వర్షం కురుస్తున్నందున బ్రాహ్మణ బస్తీ, ఫ్రైడే మార్కెట్ నాలాలను ఆమె పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాలా ప్రరీవాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-ఓయూ



బౌద్ధనగర్‌లో పార్సిగుట్ట న్యూ అశోక్‌నగర్, ఎల్ఆర్ఎన్‌నగర్ నాలా ప్రాంతాలలో బీజేపీ నాయకులు పర్యటించి పరిశీలించారు. నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వర్షానికి ఇల్లు కురుస్తున్న వారికి తార్పాల్ కవర్స్ పేదవా రికి రైన్‌కోట్లు , మెడిసిన్స్, భోజనాలు వాటర్ బాటిల్స్ ,ఉచితంగా అందజేశారు.ఇద్దరు చిన్నారులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో పలువురు కార్యకర్తలు మద్దర్ల సురేష్, వినోద్ , సర్వేష్ , ఆనంద్ , నరేంద్ర , సంపత్ శ్రీకాంత్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు

హక్కుదారులకు నిధుల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

చిలకలగుడాలోని చారిత్రాత్మక కట్టమైసమ్మ దేవాలయాన్ని అన్ని రీతుల్లో అభివృద్ధి చేస్తామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ తెలిపారు. బోనాలు వేడుకల్లో భాగంగా 22 మంది ఆలయ హక్కుదారులకు ఆర్థిక సాయం నిధుల పంపిణీ చేశారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ నివాసంలో ఆలయం కార్యనిర్వహణాధికారి మహేందర్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు. గత సంవత్సరం ఒక్కో హక్కుదరునికి రూ.5వేల మేరకు చెల్లించగా, దానిని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఆమోదంతో రూ.6వేలకు పెంచినట్లు ఈఓ మహేందర్ ఈ సందర్భంగా తెలిపారు.

ఎరుకల అభివృద్ధికి కృషి చేద్దాం

ఓయూలో ఎరుకల సదస్సు

నవతెలంగాణ-ఓయూ



ఓయూలో గురువారం చలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎరుకల యువవిద్య నిరుద్యోగ చైతన్య సంఘర్షణ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర వివిధ జిల్లాల నుండి భారీ వర్షంలో కూడా రాష్ట్ర ఎరుకల విద్యార్థులు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ప్రెసిడెంట్ కూతాడి కుమార్ , నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఉషా కిరణ్ , హైకోర్టు అడ్వకేట్ రమ ణలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఎరుకల అన్ని రంగాల్లో రాణిం చాలని, రాజకీయంగా బలోపేతానికి తోడ్పాటు ఇవ్వాలని అన్నారు. ఎరుకల నిరు ద్యోగ సమస్యలు ఉపాధి అవకాశాలు, వ్యాపార రాజకీయ రంగాలపై ఎరుకల విద్యా ర్థి యువకులకు అవగాహన గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఓయూ విద్యా ర్థి నాయకులు గుడిపల్లి రవి , మేడ శ్రీను పరశురాం హరీష్ కందుల నాగబాబు దేవరాయ రాధాకృష్ణ, సత్యనారాయణ పిహెచ్డి స్కాలర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

డాక్టర్ సి నారాయణ రెడ్డి కారణజన్ముడు

● సారస్వత పరిషత్తు సభలో వక్తల ప్రశంస

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్, డాక్టర్ సి.నారాయణరెడ్డి కారణజన్ములని వక్తలు కీర్తించారు. బహుముఖ ప్రతిభతో ప్రకాశిం చిన సినారె తెలుగుజాతికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు, శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదు ఆబిడ్స్‌లోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో గురువారం సీనారే 92వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ప్రముఖ సినీ గీత రచయిత, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజకు తెలంగాణ సారస్వత పరిషత్తు తరపున డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేసి, రూ.25 వేల నగదు జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరి ంచారు.రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన పదిమంది కవయిత్రులు, రచయిత్రుల రచనల్ని సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు నిధులతో ముద్రించి ఆవిష్కరించారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగాశివారెడ్డి ప్రసంగిస్తూ డాక్టర్ సి.నారాయణరెడ్డి తమ గురువుగా చెప్పుకోడానికి గర్వపడతామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలుగుకు ఎవరూ తేలేనంత గౌరవం సినారె తీసుకొచ్చారని అన్నారు. సారస్వత పరిషత్ ను మహోన్నత సంస్థగా నిలిపేందుకు ఆయన చేసిన కృషి మరువలేదని తెలిపారు. జీవితంలో ఏది చెప్పారో అదే ఆచరించారన్నారు. డాక్టర్ కె.వి రమణాచారి ప్రసంగిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఒకేసారి పదిమందికి కవయిత్రులు, రచయిత్రుల రచనలు సేకరించి సొంత నిధులతో ముద్రించి ఆవిష్కరించి, వారిని సత్కరించి, పుస్తకాలు అందించడం సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ చేసిన మంచి పని అని, ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలు చేయవలసిన పని అని అన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ సినారే అన్ని యిజాల సారాంశమైన మానవతావాద సాహిత్యాన్ని సృష్టించారని అన్నారు. పురస్కార స్వీకర్త డాక్టర్ సుద్దాల అశోక్ తేజ స్పందన ప్రసంగం చేస్తూ సినారే



స్ఫూర్తితో సినీ గీత రచనలో ముందడుగు వేశానని, కన్న తల్లిదండ్రులు సుద్దాల హనుమంతు, జానకమ్మ అయితే సీనారే తనకు పాటల తండ్రి అని తెలిపారు. ప్రభుత్వపరంగా పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి గౌరవాలు వచ్చినా సామాజిక సత్యాల పట్ల ధిక్కారస్వరంతో రాయటం సినారె గొప్పదనం అని అన్నారు. సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ముద్రించిన 10 గ్రంథాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పెండ్యాల గాయత్రి(ప్రకాశం జిల్లా), డాక్టర్ వరిగొండ సత్య సురేఖ(విశాఖపట్నం), అందమే ఆనందం, కె.వి సుమలత (గుడివాడ), సుమ సౌరభాలు, స్ఫూర్తి, కందివనం (మహబూబ్నగర్) డిమ్మి కథా సంపుటాలను, పల్లె దీక్షిత (సిద్దిపేట జిల్లా), నెరుసు, మాదస్త ప్రణవి (నిజామాబాద్ జిల్లా), పాలకంకులు, వెంపటి శ్రీదేవి వేణుగోపాల్, (కృష్ణాజిల్లా) వేణువు చిన్నపట్ల హరిప్రియ (సంగారెడ్డి జిల్లా) తొలి ఉషస్సు, తన్నీరు శశికళ (తిరుపతి జిల్లా)వెలుగు మొయిలు కవితా సంపుటాలను, కర్ణాటక క్యాడర్ తెలుగు ఐఎఎస్ అధికారి ఆకురాతి పల్లవి అనువాద గ్రంథం ఉక్కు మహిళ అక్కమహాదేవి లను డాక్టర్ కె.వి రమణ, ఎల్లూరి శివారెడ్డి ఆవిష్కరించి వారందరిని సత్కరించారు. కార్యక్రమానికి ముందు దేవత సుధాకర్ డాక్టర్ సి.నారాయణరెడ్డి ప్రపంచపదులు గానం చేశారు. రింగు రామ్మూర్తి సభా సమన్వయం చేశారు. సినారె కుమార్తెలు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి, అల్లుళ్లు భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

● నాకు టికెట్ ఇవ్వాలని గట్టిగా అడుగుతాను

● ఎవరికి టికెట్ ఇచ్చిన పని చేస్తాను

● గోషామహల్ బీజేపీ యువనేత విక్రమ్ గౌడ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



బీజేపీలో జెండా మోసిన ప్రతి కార్యకర్తకు టికెట్ అడిగే హక్కు అందరికి ఉందని పార్టీ యువనేత విక్రమ్ గౌడ్ అన్నారు. గురువారం ఎంజే మార్కెట్ లోని కార్యాలయంలో ఆయన మా ట్లాడుతూ గోషామహల్ నియో జకవర్గంలో తన తండ్రి ముఖేష్ గౌడ్ 40ఏండ్లుగా చేసిన అభివృ ద్ధిని కొనసాగించేందుకు తాను ఎమ్మెల్యేగాపోటీచేయాలనుకుంటున్నానని చెప్పారు. తాను స్థాపించిన శ్రేష్ఠ ఫౌండేషన్ ద్వారా నియోజక వర్గంలో ఎన్నో సామాజిక సేవలు చేస్తున్నాను అన్నారు.పార్టీక్రమశిక్షణకుకట్టుబడి ఉంటాననిచెప్పారు.తనకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలిచి నియో జకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన వారికి మద్దతుగా పని చేస్తానని తెలిపారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం




● పోలీస్ అధికారులు

నవతెలంగాణ- బంజారాహిల్స్

గత నెల పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ నందు 2010 బ్యాచ్ సంబంధించిన స్వామి అనే కానిస్టేబుల్ ప్రమాదవశాత్తు కన్నుమూశారు. గురువారం రక్షక భటులందరూ ఆయన కుటుంబానికి అండగా నిలిచి మృతి చెందిన కానిస్టేబుల్ స్వామి భార్య, ఆయన పిల్లల్ని పరిమర్శించారు. బ్యాచ్ తరఫున రూ.4లక్షల19వేల రూపాయలు జమచేసి రూ.4 లక్షలను ముగ్గురు పిల్లలపై ఫిక్స్ డిపాజిట్ చేసి దానికి సంబంధించిన బాండ్ అందజేశారు. మిగిలిన 19 వేలను నగదు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో 2010 బ్యాచ్ తరఫున మామిడి కేశవ్, బోలా శంకర్, శ్రీకాంత్, శివ, రాఘవాచారి, విష్ణు, నరసింహ, కృపానందం, వెంకటేష్, కోటేష్, శాంతిలు పాల్గొన్నారు.

గల నాలుగు రోజులుగా అకాల వర్షాలకు డ్రయినేజీలు, మురుగునీరు పొంగుతున్నాయి. రోడ్డుపైకి ప్ర వాహం ప్రవహిస్తూ దర్శనమి స్తున్నా యి. దీనికి తోడుగా రహదారులు కృం గిపోతు న్నాయి. గురువారం ఖైరతా బాద్ నియోజకవర్గంలోని పంచగుట్ట నాగార్జున సర్కిల్ రోడ్ నెంబర్ 11లో జీహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టారు. గత సంవత్స రం వర్షాలకు బంజారా బీఆర్ఎస్ భవన్ వద్ద భారీగా రహదారి కృంగిపోయిన దృశ్యాలు ప్రమాదాలు జరిగిన సంఘ టనలు ఎన్నో ఉన్నాయి.



-నవతెలంగాణ- బంజారాహిల్స్

భరోసాను కల్పించడంలో కేటీఆర్ విఫలం

బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్‌రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

మూసారాంబాగ్ బ్రిడ్జిని పురపాలక శాఖ మం త్రి కేటీఆర్ సందర్శించినా, నగర సమస్యలు మాత్రం పరిష్కారం అయ్యేలా కనిపి ంచడం లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖైరతాబాద్ మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాల యంలో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ 8 జిల్లాల సమావేశంలో చింతల రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. గతంలో వర్షాకాలంలో మంత్రి కేటీఆర్ నగరాన్ని సందర్శించినా సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయిందని అన్నారు. హైద రాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ గత ఎనిమిది రోజుల నుండి నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నా కూడా వర్షాల ప్రభావాన్ని అంచనా వెయ్యడంలో పురపాలక మంత్రి కేటీఆర్ పూర్తిగా విఫలమయ్యారని గౌతమ్ రావు విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఉమా రాణి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యాం సుందర్ గౌడ్, మాజీ మేయర్ బండా కార్తీక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

మణిపూర్ జరుగుతున్న అరాచకాలు, హత్యలకు బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ డిమాండ్ చేసింది. గురువారం కాచిగూడ పరిధిలో ఏర్పాటు చేసిన సమా వేశంలో డాక్టర్.రాధ మ్యాథ్యూస్, బిషప్ డాక్టర్ ఆనంద్‌కుమార్, ఎకె.గిడియోను బాబు మాట్లాడుతూ మణిపూర్ బీజేపీ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం మెజారిటీ మైతీ ప్రజల్ని మతతత్వంతో ప్రేరేపిస్తూ మైనారిటీ గిరిజన కుకీలపై హత్యాకాండ సాగిస్తోందని ఆరోపించారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని, అన్ని హింసాత్మక సంఘటనలపై సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్కడ శాంతియుత వాతావరణాన్ని నెలకొ ల్పాలని అన్నారు. మైతీ కులస్తులు, గిరిజన తెగల మధ్య బీజేపీ రాజకీయ లబ్ది కోసం చిచ్చు పెడు తోందని ఆరోపించారు. గిరిజన తెగలపై రెండు నెలలకు పైగా దాడులు జరుగు తున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు బాధ్యత వహిస్తూ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ నేహెమిహ, డి. ఆదంరాజు, డాక్టర్ సాదు సత్యనాథ్, సుక్క కన్నా డానియల్, వైయోలో, గ్రేస్, రెవరెండ్ కిరణ్ పాల్, శాంతి ప్రియా, డాక్టర్ మమత, డాక్టర్ జాన్బాబు, సునందం తదితరులు పాల్గొన్నారు.

అబిడ్స్ ఏసీపీగా చంద్రశేఖర్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



అబిడ్స్ ఏసీపీగా చంద్ర శేఖర్ పదవి బాధ్యతలు స్వీ కరిం చారు. ఇక్కడ ఏసీపీగా విధులు నిర్వహించిన పూర్ణ చందర్ సచివాలయం సె క్యూరిటీకి బదిలీ కావడంతో కూకట్ పల్లి ఏసీపీగా పనిచేస్తున్న చంద్రశేఖర్ అబిడ్స్ ఏసీపీగా నియమిస్తూ డీజీపీ ఉత్త ర్వులు జారీచేశారు. ఈ మేరకు చంద్రశేఖర్ అబిడ్స్ నూతన ఏసీపీగా పదవి బాధ్యతలు స్వీకరించారు.

నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రక్షణ సమితి నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 19 అసెంబ్లీ సీట్లలో తమ పోటీ చేస్తామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని, అసలు ఉచిత విద్య వైద్యం ఎందుకు ప్రకటించడం లేదు తెలియజెప్పాలన్నారు. ప్రజలు విషయాన్ని గమనించి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ప్రసన్న, ఎమ్మెల్యే అభ్యర్థులు సీత, ప్రధాన కార్యదర్శి శంకర్, సువర్ణ,చేరికల కమిటీ చైర్మన్ రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ సాంస్కృతికి పతీక బోనాల ఉత్సవాలు

- ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బోనాల ఉత్సవాలని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు గురువారం ఉప్పల్‌లో నిర్వహించిన బోనాల మహెూత్సవ కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారు కరుణించాలని ఆయన వేడుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-ఘట్కేసర్

జర్నలిస్టులకు ఇండ్ల హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ ఘట్కేసర్ మండల విలేకరులు గురువారం టీయూడబ్ల్యూజేటీఐజేయూ పిలుపుమేరకు పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా ఘట్కేసర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖను రాసి పంపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీల ప్రకారం వారికి ఇండ్ల స్థలాలుచ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ప్రెస్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు వేముల గోవిందరాజ్, జనరల్ సెక్రటరీ కేతం రమేష్, విలేకరులు గంటా సత్యనారాయణ, కుంటోల్ల యాదగిరి, మేకల పద్మారావు, నల్లూరి నర్సింగరావు, నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



చిత్ర జన్మదినం సందర్భంగా పాటల హారతి

నవతెలంగాణ-ఉప్పల్

మౌనంగానే ఎదుగమని మొక్క నీకు చెబుతుంది, ఎందరో తమ కాలర్ ట్యూన్ గా సెల్ లో పెట్టుకుని అద్భుత పాట. అలాగే ఏ శ్వాస లో జేరితే గాలి గాంధర్వ మౌతున్నదో పాట నిజం గానే మధుర గాయని చిత్ర గళం లో ప్రతి అక్షరం గంధర్వమే. ఉత్తమ అభిలాషలైన శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణ లో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో శ్రీత్యాగ రాయ గాన సభ ప్రధాన వేదిక పై విఖ్యాత నేపథ్య గాయని చిత్ర అరవై వ జన్మదిన వేడుక సందర్భంగా పలువురు వర్ధమాన గాయనీ గాయకులు ఆమె పాటలతో హారతులు ఇచ్చారు. చిత్ర పాడిన పలు పాటలను పవన్ ఉమాపతి,భరద్వాజ్, సుమన్, సుమన్, నవీన్, కార్తికేయ,తరుణ్, సంధ్య సుజాత,లక్ష్మీ గాయత్రీ,ముగ్ధ తదితరులు సుమధురంగా ఆలపించారు. ప్రముఖ గాయకులు వినోద్ బాబు, నిత్య సంతోషిని లు అరుదైన చిత్ర పాటలను పాడి శ్రోతలను ముగ్ధు ల చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్

త్వరలో ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కారం

- డాక్టర్ ముజీబ్
- డీఈవో ఆఫీస్‌లో ఉద్యోగుల సమస్యల పరిష్కార సభ

నవతెలంగాణ- సిటీ బ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కార సభ మూడో రోజు గురువారం జిల్లా విద్యా శాఖ(డీఈవో) కార్యాలయంలో జరిగింది. ఈ సభకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్, ట్రెజరర్ ఎస్.డి. ప్రేమ్‌కుమార్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు ముఖ్యఅతిథిగా డాక్టర్ ముజీబ్ హాజరై ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. జిల్లా ఉద్యోగుల అన్ని సమస్యలు త్వరలో పరిష్కరమవుతాయని తెలిపారు. అనంతరం కె.ఆర్.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుతో పాటు పాత పెన్షన్ విధానం అమలు, జీవో 317లో నష్టపోయిన





ఉద్యోగులకు, ఐఆర్‌తో కూడిన పీఆర్సీ, ఉద్యోగులకు నూతన హెల్త్ కార్డులు, ఎండీఎం పోస్టుల పరిపాలనా అనుమతి, మిడ్ డే మీల్స్, సమగ్ర శిక్ష స్కీం ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని ముజీబ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముజీబ్‌తో పాటు కార్యదర్శి విక్రమ్‌కుమార్‌కు బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ, ఖలీద్, పబ్లిక్ సెక్రటరీ వెంకటేష్, ఈసీ శంకర్, శ్రీధర్, ముఖీద్, స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ సంయుక్త కార్యదర్శులు ముక్తాధర్, జయంతి, ఉపాధ్యక్షులు బి. రవికుమార్, రుగేష్, ప్రచార కార్యదర్శి ఎం.వై.రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫిరోజ్, ఈసీ ముజాహిద్ అలీ, ఠాకూర్, మొయినుద్దీన్, ఎక్సైజ్ శాఖ నవీన్, శ్రీకాంత్, వక్ఫ్ బోర్డు ఇబ్రహీం, జలీల్, సీటీవో సుదర్శన్, యూసుఫ్(కో-ఆపరేటివ్), జగదీష్, ప్రణయ్,(హౌసింగ్ బోర్డు), రాంరెడ్డి(పీపీవో), ప్రాథమిక సభ్యులు ఎస్.పవన్, సూర్య, మీర్జా, రమేష్, సుదర్శన్, అరుణ, లావణ్య, రాజశేఖర్, అనురాధ. జి.రాజ్‌కుమార్, విజయలక్ష్మి, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

కాలనీ ఇండ్లను పరిశీలించిన కౌన్సిలర్

నవతెలంగాణ-ఘట్కేసర్



పోచారం మున్సిపాల్టీ పరిధిలోని యంనంపేట్ వీకర్ సెక్షన్ కాలనీలో ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇండ్లను మరమ్మతులు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నా నిరుపేద కుటుంబాల ఇండ్లను స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్ గురువారం వర్షంలో వెళ్లి పరిశీలించారు. గత మూడు నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుం డా కురుస్తున్న భారీ వర్షానికి వార్డులో సమస్యలపై పర్యటించిన సమయంలో ఇట్టి సమస్యను కౌన్సిలర్ దృష్టికి బాధితులు తీసుకెళ్లారు. దీంతో ఆయన ఆ ఇండ్లను పరిశీలించి మాట్లాడారు. ఇంత భయంకరమైన ప్రమాద అంచుల్లో నివసిస్తున్న వీరికి తగు న్యాయం చేయిస్తానని వారిని ఓదార్చారు. ఈ వికర్ సెక్షన్ కాలనీలో దాదాపు 45 సంవత్సరాల క్రితం కట్టించిన క్వార్టర్స్ ఇప్పుడు శిథిలావస్థకు చేరుకు న్నాయని పేర్కొన్నారు, ఈ వర్షానికి మరింత ప్రమాదంగా మారి పై కప్పు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి కింద పడుతున్నాయని తెలిపారు. బాధి ,తులు బిక్కుబిక్కుమంటూ భయంతో జీవనం కొనసాగి స్తున్నారని, వీరికి తమ ప్రభుత్వం ద్వారా. స్థానిక ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి దష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేయిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మెన్ నానావత్ రెడ్యా నాయక్ ల సహకారంతో వీలైనంత త్వరలో ఇక్కడి కాలనీవాసుల సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తానని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మీసాల జాను, జవాజీ లక్ష్మణ్, ఆరే శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నవ్వులు పూయించిన స్వప్న వసంతం నాటకం

నవతెలంగాణ-కల్చరల్

ప్రఖ్యాత ఆంగ్ల నాటక కర్త విలియం షేక్స్పియర్ నాటకాలు అధికాభాగం విషాదంతాలే. కానీ ఆయన రచించిన కామెడీ ఆఫ్ ఎర్రర్స్ నాటకం ఆద్యంతం హాస్యభరితం.. ఈ నాటకాన్ని స్వప్న వసంతం పేరిట రాజీవ్ వెలిచేటి తెలుగులోకి అనువదించారు. టిక్కెట్ పై నాటక ప్రదర్శన తెలుగు నాటకాన్ని ఉజ్జీవింప ఉద్యమంగా చేపట్టిన రసరంజని సంస్థ నిర్వహణలో





రవీంద్రభారతి ప్రధాన వేదిక పై గురువారం హైదరాబాద్ వారి దీ స్టూడియో సమర్పణలో స్వప్న వసంతం నాటకాన్ని జాన్ బషీర్ దర్శకత్వంలో ప్రదర్శించారు. ఒక యువ రాజు వివాహ సందర్భంగా రెండు బృందాల మధ్య జరిగే కలహాలతో పాటు వివాహ రోజు వేయబోయే నాటక బృందం సృష్టించే గడ బిడా వెరసి నవ్వులను పూయిస్తాయి. నాటకం ప్రాంతీయ వాతావరణ నేపథ్యం లో సాగింది. నటులంతా యువత కావటంవల్ల ఆసాంతం నాటకాన్ని రక్తి కట్టించారు

కాంగ్రెస్ పార్టీ కీసర మండల యూత్ అధ్యక్షులుగా కందాడి శివరాం రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ కీసర మండల యూత్ అధ్యక్షులుగా కందాడి శివరాం రెడ్డి నియమితులయ్యారు.తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేన రెడ్డి ,మేడ్చల్ మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రావణ రెడ్డి .మేడ్చల్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ గణేష్ రెడ్డి ,మేడ్చల్ యూత్ జెనరల్ సెక్రెటరీ బద్దం రుకావర్ధన్ రెడ్డి మేడ్చఎల్ జిల్లా యూత్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కొత్త శుశాంత్ గౌడ్ ,మేడ్చల్ జిల్లా యూత్ జెనరల్ సెక్రెటరీ తటాకం అభిలాష్ ,టి పీ సీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కందాడి శివరాం రెడ్డి ని కీసర మండల్ యూత్ కాంగ్రెస్ అధక్షుడిగా ,కీసర యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంటా గా నియమితుల ముద్దం మల్లేష్ యాదవ్

పేదలకు సొంతింటికల నెరవేరిచేందుకే 'డబుల్' ఇండ్లు



నవతెలంగాణ-కీసర

పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకే డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం అందజేస్తుందని కీసర డివిజన్ ఆర్‌డీఓ రాజేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రం రైతు వేదిక కార్యాలయంలో అర్హులైన లబ్దిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కీసర మండల కేంద్రం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు 95 మందిని సెలక్ట్ చేసి 48 మందికి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ గౌరీ వత్సల్యా ,కీసర సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ ,ఉప సర్పంచ్ లక్ష్మణ్ శర్మ ,ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించాలి : గ్రామస్తులు



కీసర మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో అవక తవకలు జరిగాయని గ్రామ అఖిలపక్షం నేతలు ఆరోపిం చారు.రైతు వేదిక ఆవరణ దగ్గరలోని ప్రధాన రహదారి పై బైఠాయించి గ్రామస్తులు ధర్నా చేశారు. అర్హులందరికీ ఇచ్చే దాకా కదిలేది లేదనిరోడ్డుపై కూర్చొని...మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా ధర్నా చేశారు. అనంతరం కీసర పోలీసులు కలగజేసుకొని గ్రామస్తులను శాంతిపజేశారు.

స్లీప్ వెల్ కంపెనీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పారిశ్రామిక వాడలోని స్లీప్ వెల్ కంపెనీ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ సహకారంతో కషి చేస్తామని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ అన్నారు. గురువారం కంపెనీ యాజమాన్యంతో బీఆర్టీయూ నేతలు వేతన ఒప్పందం కోసం సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చలు జరిపినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు పెంచడానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కార్మికుల వేతనాలు పెంచడానికి రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ నారాయణ తన సహకారం అందిస్తున్నట్టు పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిల సహకారంతో సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ కార్మిక వర్గానికి సహకారం అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, భీమ్ నాయుడు, నరేష్, నవీన్, మున్నా, స్మరణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

నవతెలంగాణ-శామీర్ పేట



అందరి సమన్వయంతో కాంగ్రెస్ బలోపేతానికి తనవంతు శాయశక్తులా కషి చేస్తానని కాంగ్రెస్ మూఢుచింతలపల్లి మండల నూతన యూత్ అధ్యక్షుడు, లక్ష్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కటికెల వైద్యనాథ్ అన్నారు. మూఢుచింతలపల్లి మం డల యూత్ అధ్యక్షునిగా గురువారం ఆయనను టీపీసీసీ అధికార ప్రతినిధి సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి నియమించి నియమకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంసీ పల్లి మండల యూత్ అధ్యక్షునిగా నియమించిన హరివర్ధన్ రెడ్డికి, సహకరించిన ప్రతిఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉద్దేమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ , బండి జగన్నాథం , గుర్రం బస్వా రెడ్డి , రవి నాయక్ , గోవర్ధన్ రెడ్డి , మర్యాల వీరేశం గుప్తా , లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు రాజేష్, ఉప అధ్యకుడు బండి రవి, ప్రధాన కార్యదర్శి కొమ్ము లక్ష్మణ్, కటికెల గోపి, బందెల యాదగిరి, రాజారాం శంకర్, మురళి తదితరులు పాల్గొన్నారు

కనీస వేతన స్కేలు అమలు చేయాలి

- హైదరాబాద్ డీఈవోకు సమగ్ర శిక్షా జాక్ వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ జిల్లాకు చెందిన ఐఈఆర్పీలు, సీఆర్పీలు, ఎంఐఎస్‌లు, డీఎల్ఎంటీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, పీటీఐలు, ఎండీఎం మొదలైన వివిధ విభాగాలలో సమగ్ర శిక్ష కింద దాదాపు 15 ఏండ్ల నుంచి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ మేరకు గురువారం జిల్లా సమగ్ర శిక్షా జాక్ కమిటీ సభ్యులు కనీస వేతన స్కేలు అమలు చేయాలని కోరుతూ డీఈవో రోహిణికి వినతిపత్రం అందజేశారు. దీనిపై డీఈవో సానుకూలంగా స్పందిస్తూ.. ఈ విషయాన్ని విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తానని వారికి హామీఇచ్చారు.

నవతెలంగాణ

బిజినెస్

ఎల్ఐసీ నుంచి కొత్త జీవన్ కిరణ్ ప్లాన్

కనీసం రూ.15 లక్షల బీమా హామీ

ప్రీమియం సొమ్ము మొత్తం వాపస్

సింగిల్ ప్రీమియంను ఎంచుకోవచ్చు



హైదరాబాద్ : ప్రభుత్వ రంగ దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) కొత్తగా జీవన్ కిరణ్ పేరుతో టర్మ్ పాలసీని ఆవిష్కరించింది. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ వ్యక్తిగత పొదుపు, జీవిత బీమా పాలసీ అని ఆ సంస్థ వెల్లడించింది. మెచ్యూరిటీ కాలం పూర్తయిన తర్వాత మొత్తం ప్రీమియం వెనక్కు ఇవ్వనున్నట్టు తెలిపింది. జీవన్ కిరణ్ (ప్లాన్ 870) ఇతర వివరాలు.. 18-65 ఏండ్ల లోపు వారు ఈ ప్లాన్ తీసుకోవడానికి అర్హులు. పాలసీ కాలంలో ఏం జరిగిన పాలసీదారు కుటుంబసభ్యులకు బీమా మొత్తాన్ని చెల్లిస్తుంది. సాధారణ టర్మ్ పాలసీల్లో ప్రీమియం మొత్తం వెనక్కు చెల్లించడం ఉండదు.. కానీ ఈ ప్లాన్ కింద పాలసీ కాలంలో బీమా హామీతో పాటు మెచ్యూరిటీ సమయంలో ప్రీమియం సొమ్ము వాపస్ చేస్తుంది. కనీస పాలసీ మెచ్యూరిటీ గడువు 28 ఏండ్లు కాగా, గరిష్టంగా 80 ఏండ్ల టెన్యూర్ ఉంటుంది. 10 ఏండ్ల నుంచి 40 ఏండ్ల టర్మ్‌తో ఈ ప్లాన్ లభిస్తుంది. కనీసం రూ.15 లక్షల బీమా హామీతో ఈ పాలసీ కొనవచ్చు. గరిష్టంగా ఎంత మొత్తం పాలసీ అయినా తీసుకోవచ్చు. కనీస ప్రీమియం రూ.3000 చెల్లించాల్సి ఉంటుంది. సింగిల్ ప్రీమియం రూ.30 వేలుగా నిర్ణయించింది. ఏడాదికోసారి గానీ, రెండు సార్లు గానీ ప్రీమియం మొత్తం చెల్లించవచ్చు. ఈ ప్లాన్‌లో పాలసీదారుడు జీవించి ఉంటే మెచ్యూరిటీ అనంతరం ప్రీమియం మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. అధిక ప్రీమియంలు, రైడర్లకు చెల్లించిన మొత్తాలు, పన్నులను ఇందులోంచి మినహాయిస్తారు. మెచ్యూరిటీ తేదీ తర్వాత బీమా కవరేజీ రద్దవుతుంది. ఒకవేళ పాలసీ టర్మ్ ప్రారంభమయ్యాక కవరేజీ సమయంలో పాలసీదారుడు మరణిస్తే.. హామీ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు చెల్లిస్తారు. ఇది ఒకేసారి గానీ, ఐదేండ్ల పాటు లేదా ఆరు నెలలకోసారి, మూడు నెలలకోసారి, నెలకోసారి గానీ విడతల వారీగా గానీ చెల్లిస్తుంది. ఈ విషయమై పాలసీదారు ప్రత్యేకంగా ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. రెగ్యులర్ ప్రీమియంపై ఏడు రెట్ల బెనిఫిట్ లభిస్తుంది. సింగిల్ ప్రీమియంపై 125 శాతం బెనిఫిట్ అందుతుంది. ఆత్మహత్య మినహా ప్రమాదవశాత్తు మరణంతోపాటు అన్ని రకాల మరణాలకూ ఈ ప్లాన్ కవరేజీ లభిస్తుంది. ఈ పాలసీని దగ్గరలోని ఏజెంట్‌ను లేదా ఎల్ఐసి వెబ్‌సైట్‌లోనూ కొనుగోలు చేయడానికి అవకాశం ఉంది.

అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు

వాషింగ్టన్ : అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోమారు కీలక వడ్డీ రేట్లను పెంచింది. వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు పెంచి గత 22 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా 5.50 శాతానికి చేర్చుతూ.. జులై 26న నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణంపై పోరాటం సాగుతుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్‌పర్సన్ జెరోమ్ పావెల్ తెలిపారు. వరుసగా వడ్డీ రేట్ల పెంచుతూ.. రెండు దశాబ్దాల గరిష్టానికి చేర్చడంతో అమెరికాలో ఆర్థిక సంక్షోభం ముదురుతుందనడానికి సంకేతాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

మారుతి డ్రైవింగ్ స్కూల్‌లో 20 లక్షల మందికి శిక్షణ

న్యూఢిల్లీ : మారుతి సుజుకి తమ డ్రైవింగ్ స్కూల్స్‌లో ఇప్పటి వరకు 20 లక్షల మందికి డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి.. నూతన మైలురాయిని చేరినట్టు ఆ సంస్థ తెలిపింది. దేశంలోని 230 పైగా నగరాల్లోని 520 పైగా మారుతి సుజుకి డ్రైవింగ్ స్కూళ్లలో థియరీ, ప్రాక్టికల్ శిక్షణ ఇస్తుందని పేర్కొంది. 2005లో తొలిసారి డ్రైవింగ్ స్కూల్‌ను ప్రారంభించినట్టు పేర్కొంది. తొమ్మిది భాషల్లోనూ శిక్షణ ఇస్తున్నట్టు వెల్లడించింది.

సింగపూర్ ఎయిర్‌లైన్స్ సేవల విస్తరణ

బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్ సర్వీసుల్లో సర్దుబాటు



బెంగళూరు : విమానయాన రంగంలో డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని తమ పలు సేవల్లో సర్దుబాట్లు చేస్తున్నట్టు సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్ఐఏ) గ్రూప్ వెల్లడించింది. ఎస్ఐఏ, స్కూట్ తమ సామర్థ్యం, నెట్‌వర్క్ మార్పుల్లో భాగంగా బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్ సేవలను పునర్నిర్మిస్తున్నట్టు పేర్కొంది. పౌర విమానయాన నియంత్రణ సంస్థ ఆమోదాలకు లోబడి మార్పులు చేసినట్టు తెలిపింది. 2023 నవంబర్ 5 నుంచి సింగపూర్ - చెన్నయ్ మధ్య రోజువారీ సేవలను స్కూట్ ప్రారంభిస్తున్నట్టు పేర్కొంది. ఫలితంగా సింగపూర్, చెన్నయ్ మధ్య ఎస్ఐఏ గ్రూప్ కార్యకలాపాలు వారానికి 17 సార్ల నుంచి వారానికి 21 సార్ల వరకు పెరుగుతాయని తెలిపింది. 2023 అక్టోబర్ 29 నుంచి సింగపూర్, హైదరాబాద్ మధ్య స్కూట్ రోజువారీ సేవలను అందుబాటులోకి తేనుందని.. రెండు నగరాల మధ్య రాకపోకలను వారానికి ఏడు సార్ల నుండి 12 సార్లకు క్రమంగా పెంచనుందని వెల్లడించింది.

లారస్ ల్యాబ్స్‌కు రూ.28 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో లారస్ ల్యాబ్స్ లాభాలు 88.8 శాతం పతనమై రూ.28.40 కోట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.252.5 కోట్ల లాభాలు నమోదయ్యాయి. ఇదే సమయంలో రూ.1,539 కోట్ల రెవెన్యూ ఆర్జించగా.. గడిచిన క్యూ1లో 23.2 శాతం తగ్గి రూ.1,181.8 కోట్లుగా చోటు చేసుకుంది.

కార్యకలాపాల బలోపేతంపై వోకార్డ్ దృష్టి

Saving Lives 55 years WOCKHARDT | LiFE WiNS

హైదరాబాద్ : అంతర్జాతీయ ఔషధ, బయోటెక్నాలజీ కంపెనీ అయిన వోకార్డ్ లిమిటెడ్ తన వ్యాపార కార్యకలాపాలను మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. ఇందుకోసం కీలక వ్యూహాత్మక చొరవలను తీసుకోనున్నట్లు పేర్కొంది. అమెరికా వ్యాపార పునర్నిర్మాణం, బ్రిటన్‌లో వ్యాక్సిన్ తయారీ కోసం సీరంతో వ్యాక్సిన్ ఒప్పందం, వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నోవెల్ యాంటీబయాటిక్స్ రీసెర్చ్ వంటి అంశాలపై కంపెనీ దృష్టి సారించినట్లు వెల్లడించింది. 2023 నాలుగో త్రైమాసికంలో కంపెనీ ఆదాయంలో 7 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు పేర్కొంది. తన అమెరికా కార్యకలాపాల పునర్నిర్మాణంలో, కంపెనీ మోర్టన్ గ్రోవ్‌లోని తన ఉత్పత్తి కేంద్రాన్ని మూసేసి, సైట్‌ను కాంట్రాక్ట్ తయారీ సంస్థలకు బదిలీ చేయడం ద్వారా ఏడాదికి 12 మిలియన్ డాలర్లు ఆదా చేయాలని నిర్దేశించుకున్నట్లు పేర్కొంది.

వికలాంగులపై వివక్ష

వారి జనాభా సమాచారాన్ని 'నిటి ఆయోగ్'లో చేర్చాలి

- వారిలో బహుమితీయ పేదరికం అధికం
- పలు అంశాల్లో వెనకబడి ఉన్న వైనం
- నిపుణులు, విశ్లేషకుల సూచన

న్యూఢిల్లీ : భారత్‌లోని వికలాంగులపై వివక్ష కొనసాగుతున్నదనీ, వారు ఇతర పేదవారి కంటే అధికంగా అనేక రంగాల్లో వెనకబడి ఉన్నారని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు. భారతదేశ పేదరికాన్ని 24.9 శాతం నుంచి 15 శాతానికి తగ్గించినట్టు నిటి ఆయోగ్ ఇటీవల తన నివేదికలో పేర్కొన్నది. ఇది ద్రవ్యపరమైన అంశాలకు అతీతంగా పేదరికాన్ని అర్థం చేసుకునేందుకు సానుకూల దశను సూచిస్తుందని నిపుణులు తెలిపారు. అయితే, వికలాంగుల విషయం పైనా వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిటి ఆయోగ్ నివేదికలో వికలాంగుల జనాభాకు సంబంధించిన సమాచారాన్ని చేర్చాలను సూచిస్తున్నారు. వైకల్యం లేనివారితో పోలిస్తే వికలాంగ సభ్యులు ఉన్న కుటుంబాలు బహుమితీయ పేదరికాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్నాయని అనేక అధ్యయనాల సమాచారాన్ని, నివేదికలను వారు గుర్తు చేస్తున్నారు. వైకల్యాన్ని నిర్వచించటమంటే పేదరికాన్ని నిర్వచించినంత సవాలుగా ఉంటుందనీ, వికలాంగులు పేదరికానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నదని విశ్లేషకులు, నిపుణులు నమ్ముతున్నారు. అయితే, పేదరికాన్ని కొలిచే విధానం తరచుగా వారి ప్రత్యేక సవాళ్లు, అవసరాలను విస్మరిస్తుందనీ, పేదరిక సూచీలో వీరి అంశాలు కనబడకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భారతదేశ జాతీయ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపీఐ) ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలు అనే మూడు సమానమైన పరిమాణాలను కలిగి ఉంటుంది. వీటిని మొత్తం 12 సూచికలు సూచిస్తాయి. భారతదేశంలో పేదరికాన్ని చర్చించడానికి బహుమితీయ సూచికను ఉపయోగించడం ఒక విధానం. అయితే, నివేదిక పరిమిత ఆరోగ్య సూచికలు, పోషకాహారం, పిల్లలు, కౌమార మరణాలు, ప్రసూతి ఆరోగ్యం వంటివి పేదరికంపై వైకల్యం ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోకపోవటం ఆందోళనకరమని నిపుణులు అంటున్నారు.

వికలాంగ వ్యక్తి కుటుంబం వారి జీవితకాలంలో పునరావృతమయ్యే వైద్య వ్యయాన్ని ఎదుర్కొంటుంది. మొత్తం 12 సూచికలను వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తుంది. అయినప్పటికీ, వైకల్యం అనే పదం మొత్తం నివేదికలో ప్రసూతి ఆరోగ్యం, పుట్టుకతో వచ్చే వైకల్యాలకు సంబంధించిన నివారణ సందర్భంలో మాత్రమే ఉపయోగించబడింది. వైకల్యం, ఆరోగ్య ఖర్చుల దీర్ఘకాలిక, పునరావృత ప్రభావం, ఇతర అంశాలను విస్మరించటం అనేది ఎంపీఐలోని అన్ని ఇతర సూచికలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలిపారు.

ఉదాహరణకు, విద్యా కోణంలో చూస్తే.. వైకల్యం ఉన్న వ్యక్తికి అందుబాటులో ఉన్న పాఠశాలలు లేకపోవడంతో పాఠశాల హాజరు తక్కువగా ఉండవచ్చు లేదా పాఠశాల హాజరు ఉండకపోవచ్చు.

ఇది 'పాఠశాల హాజరు' సూచికను ప్రభావితం చేస్తుంది. మరోవైపు, ఆటిజంతో బాధపడుతున్న పిల్లవాడు ప్రతిరోజూ పాఠశాలకు హాజరు కావచ్చు కానీ 'పాఠశాల సంవత్సరాల' సూచికలో 'కోల్పోయిన' అని వర్గీకరించబడదు. కానీ పిల్లవాడు అవసరమైన స్థాయి విద్యను విజయవంతంగా సాధించాడని దీని అర్థం కాదు అని నిపుణులు విశ్లేషకులు తెలిపారు."పేదరికంపై వైకల్యం ప్రభావం అటువంటి సందర్భాలలో కనిపించదు. స్థిరమైన జీవనోపాధి సూచికను చేర్చడం వికలాంగ సంఘం ఎదుర్కొంటున్న సవాళ్లను హైలైట్ చేస్తుంది" అని నిపుణులు చెప్పారు.

మేఘాలయ సీఎం కార్యాలయంపై దాడి కేసులో 20 మంది అరెస్టు

- వీరిలో ఇద్దరు బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు

షిల్లాంగ్ : పశ్చిమ గారో హిల్స్ జిల్లాలోని తురా పట్టణంలో మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా కార్యాలయంపై సోమవారం రాత్రి జరిగిన దాడిలో ప్రమేయం ఉన్న 20 మందిని అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు ఉన్నారు. వారిని బెలీనా ఎం మరక్, దిల్చే చ్ మరక్ లుగా గుర్తించారు. ఈ విషయాన్ని అక్కడి పోలీసు అధికారులు తెలిపారు. తురాలోని మినీ సెక్రెటేరియట్‌పై ఒక గుంపు రాళ్లు రువ్వి, పోలీసు వాహనానికి నిప్పుపెట్టింది. రెండు ఫైర్ టెండర్లను ధ్వంసం చేసింది. ఆ తర్వాత జరిగిన దాడిలో ఐదుగురు పోలీసు అధికారులు గాయపడ్డారు. దాడి జరిగిన సమయంలో తురాను రాష్ట్ర శీతాకాల రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిరాహారదీక్ష చేస్తున్న గారో కమ్యూనిటీకి చెందిన పౌర సమాజ సంఘాలతో సంగ్మా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం, రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ తూర్పు ఖాసీ హిల్స్ జిల్లాలో ఉంది.కాగా, ఆందోళనకారుల దాడిలో కనీసం 21 వాహనాలు ధ్వంసమయ్యాయని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. గుంపును ప్రేరేపించిన ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేతల కోసం కూడా పోలీసులు వెతుకుతున్నారని సదరు అధికారి చెప్పారు. గాయపడిన పోలీసులకు సీఎం రూ.50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.

రూ. ఏడు లక్షల కోట్లు అప్పు చేసిన ఎపి ప్రభుత్వం

- కేంద్రానికి పురందేశ్వరి ఫిర్యాదు

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి.పురందేశ్వరి విమర్శించారు. గురువారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కేంద్ర మంత్రి మురళీధరన్‌తో కలిసి పురందేశ్వరి భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నిధుల మళ్లింపు వంటి రాష్ట్ర ఆర్థిక సమస్యలపై ఫిర్యాదు చేశారు.

అమెరికా నిషేధంతో దినార్ పతనం

ఇరాక్‌లో సెంట్రల్ బ్యాంకుల ఎదుట ప్రజల నిరసన ప్రదర్శనలు



బాగ్దాద్ : స్థానిక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇరాక్‌తో పాటు పలు సెంట్రల్ బ్యాంకుల ఎదుట ప్రజలు బుధవారం భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. 2021 నుండి భారీ ఆందోళనలు చేపడుతున్న 'తువార్ తిష్రీన్ (అక్టోబర్ రివల్యూషనరీస్)' నేతత్వంలో ఈ నిరసన ప్రదర్శనలు జరిగాయి. దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. 14 ఇరాక్ బ్యాంకులను అమెరికా బ్లాక్ లిస్ట్‌లో చేర్చడంతో ఇరాక్‌లో ఒక్కసారిగా దినార్ విలువ పడిపోయింది. దీంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలంటూ 14 బ్యాంకులు ఓ ప్రకటన విడుదల చేశాయి.

అమెరికా విధించిన నిషేధం కేవలం డాలర్ ధరపై మాత్రమే ప్రభావం చూపదని, విదేశీ నిధుల ప్రవాహంపై కూడా పరిమితిని విధిస్తుందని బాగ్దాద్‌లోని ఓ ప్రైవేట్ బ్యాంక్ యజమాని హైదర్ అల్ శర్మ తెలిపారు. అమెరికా విధించిన నిషేధంతో పలు ప్రతికూల పరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందని అన్నారు. ప్రైవేట్ బ్యాంకుల నష్టాన్ని పూడ్చేందుకు, బ్యాంకులు తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు, ఇరాక్‌లోని బ్యాంకింగ్ రంగాన్ని సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకులు ఆడిట్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రాజకీయ ఉద్రిక్తతలతో బ్యాంకులకు సంబంధం లేదని, బ్యాంకులన్నీ స్వతంత్ర సంస్థలేనని అన్నారు.

ఇరాన్‌కు నిధులను మళ్లించడంతో పాటు మనీలాండరింగ్‌కి పాల్పడ్డాయన్న ఆరోపణలతో ప్రైవేట్ బ్యాంకులను దినార్‌తో డాలర్ల మారకంపై అమెరికా నిషేధం విధించింది. గతంలోని బ్యాంకులతో పాటు తాజాగా ఎనిమిది బ్యాంకులపై అమెరికా ఆంక్షలు విధించింది.

ఇరాక్‌లోని 72 బ్యాంకులలో సుమారు మూడో వంతు బ్లాక్‌లిస్ట్‌లో చేర్చినట్టు ఇద్దరు ఇరాక్ సెంట్రల్ బ్యాంక్ అధికారులు తెలిపారు. దీంతో మార్కెట్‌లో మారకపు రేటు అధికమైంది. గడిచిన రెండు రోజుల్లో డాలర్‌కి 1,470గా ఉండే దినార్ మారకం... డాలర్‌కి 1,570 దినార్‌లకు చేరింది. కొందరు వ్యాపారులు సెంట్రల్ బ్యాంక్ వంటి అధికారిక ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించకుండా బ్లాక్ మార్కెట్‌లో కరెన్సీ మారకాన్ని చేపడుతున్నారని సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ అలి-అల్-అల్లాక్ పేర్కొన్నారు. డాలర్‌తో దినార్‌ను స్థిరీకరించే చర్యలపై చర్చించేందుకు తాను గత ఆదివారం ఇరాక్ ప్రధాని మహమ్మద్ షియా అల్ - సుదానీతో సమావేశమయ్యానని చెప్పారు.

మొదటి ప్రపంచ శీర్షిక - 2023 హాంకూక్ లండన్ ఇ-ప్రిక్స్ అంచున జేక్ డెన్నిస్



నవతెలంగాణ-హైదరాబాద్ : బ్రిటన్కు చెందిన జేక్ డెన్నిస్ తన మొదటి ప్రపంచ ఛాంపియన్షిప్ టైటిల్ను క్లెయిమ్ చేసే అంచున ఉన్నాడు. ఎందుకంటే హిమపాతం ఆండ్రెట్టి ఫార్ములా ఈ జట్టు డ్రైవర్ ఫార్ములా ఈ సీజన్లోని చివరి రెండు రేసుల్లో స్వదేశీ అభిమానుల ముందు అతను శనివారం నాటి 2023 హాంకూక్ లండన్ ఇ-ప్రిక్స్ డబుల్-హెడర్ ప్రారంభ రేసులో డెన్నిసు మొదటి ప్రపంచ ఛాంపియన్షిప్ టైటిల్ను సాధించడానికి రోమ్ వీధుల్లో అతని అత్యున్నత విజయాన్ని పునరావృతం చేయడం సరిపోతుంది. కానీ ఈ సీజన్ పదే పదే నిరూపించబడినట్లుగా, ఫార్ములా ఈ లో ఏదైనా జరగవచ్చు. ఏబీబీ ఎఫ్ఎస్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్షిప్ సీజన్ 9లో 15, 16 రేసులు ఫార్ములా ఈ చరిత్రలో అత్యంత పోటీతత్వం, వినోదాత్మకంగా ఉన్నవాటిని స్థిరపరుస్తాయి. బెర్లిన్, మెక్సికో సిటీ, దిరియా, జకార్తా, మొనాకో, రోమ్లలో స్థాపించబడిన సర్క్యూట్లలో ఛాంపియన్షిప్ తిరిగి వచ్చినంత కాలం వారి విప్లవాత్మక ఈవీ సాంకేతికతతో త్వరగా పట్టు సాధించి, అన్ని సీజన్లలో ఆధిపత్యం కోసం పోరాడిన నలుగురు డ్రైవర్లలో డెన్నిస్ ఒకరు. నాలుగు నగరాల కంటే - హైదరాబాద్, కేప్ టౌన్, సావో పాలో, పోర్ట్ లాండ్. ఎన్విజన్ రేసింగ్ నిక్ కాసిడీ, బెర్లిన్, మొనాకోలలో బ్యాక్-టు-బ్యాక్ విజయాలతో సహారౌండ్లు 4 నుండి 9 వరకు ఆరు రేసుల్లో ఐదు పోడియమ్లను క్లెయిమ్ చేస్తూ మిడ్-సీజన్లో నియంత్రణ సాధించి బలమైన ఛాంపియన్ షిప్ పోటీదారుగా ఎదిగాడు.

బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ సేవలను పునఃనిర్మించనున్న ఎస్ఐఏ గ్రూప్

నవతెలంగాణ-హైదరాబాద్ : : వృద్ధి చెందుతున్న డిమాండ్ విధానాలకు స్పందనగా ఎస్ఐ, స్కూట్ తమ సామర్థ్యం, నెట్వర్క్ ను సర్దుబాటు చేస్తున్న నేపథ్యంలో తన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ సేవలను పునర్నిర్మిస్తున్నట్టు సింగపూర్ ఎయిర్లైన్స్ (ఎస్ఐఏ) గ్రూప్ ఆఫ్ ఎయిర్లైన్స్ ప్రకటించింది. ఎస్ఐఏ 2023 అక్టోబర్ 29 నుండి సింగపూర్, హైదరాబాద్ మధ్య స్కూట్ రోజువారీ సేవలను స్వాధీనం చేసుకుంటుంది. ఈసందర్భంగా సింగపూర్ ఎయిర్ లైన్స్ ఇండియా జనరల్ మేనేజర్ సై యెన్ చెన్ మాట్లాడుతూ... ఎస్ఐఏ గ్రూప్ భారతదేశానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కీలక మార్కెట్లోని మరిన్ని నగరాలకు తమ పరిశ్రమ-ప్రముఖ ఉత్పత్తులు, సేవలను కస్టమర్లకు అందించగలుగు తోందన్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లకు తమ సేవల పున ర్నిర్మాణం ఎస్ఐఏ గ్రూప్ ఎయిర్లైన్స్ పోర్ట్ ఫోలియో బలాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. స్కూట్ ఇండియా జనరల్ మేనేజర్ బ్రియాన్ టోరే మాట్లాడుతూ... చెన్నైలో స్కూట్ కార్యకలాపాలను పునఃప్రారంభించడం వనరులను ఆప్టిమైజ్ చేయడానికి, డిమాండ్తో సామర్థ్యాన్ని మెరుగ్గా సరిపోల్చడానికి తమ గ్రూప్ నెట్వర్క్ వ్యూహానికి అనుగుణంగా ఉంటుందన్నారు. భారతదేశం ఎల్లప్పుడూ తమకు ముఖ్యమైన మార్కెట్ అన్నారు. తమ రూట్ నెట్వర్క్ లో చెన్నైని చేర్చడం ద్వారా తాము ఇప్పుడు భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడు రాజధాని నగరానికి వ్యక్తులు, కుటుంబాలను అనుసంధానం చేయవచ్చు, సేవలు అందించవచ్చన్నారు. తమ చెన్నై విమానాలను తిరిగి ప్రారంభించడం మేమెంతో సంతోషిస్తున్నామన్నారు. సమీప భవిష్యత్ లో విస్తరించనున్న తమ నెట్ వర్క్ తమతో కలసి ప్రయాణించే విలువైన కస్టమర్లకు స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్నామన్నారు.

గంగవరం పోర్టు నుంచి అదానీని గెంటేయాలి

- సిఐటియు రాష్ట్ర కమిటీ

అమరావతి : విశాఖ స్టీలు ప్లాంటును కేంద్రం ఇప్పటి వరకూ ప్రైవేటీకరించలేకపోయిందని ఇప్పుడు అదానీని, గంగవరం పోర్టును అడ్డుపెట్టుకుని ముడి సరుకు రాకుండా అడ్డుకుంటూ నష్టాలబాట పట్టిస్తోందని సీఐటీయూ ఏపీ రాష్ట్ర కమిటీ పేర్కొంది. గంగవరం పోర్టు నుంచి అదానీని గెంటేయాలని కోరింది. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. మూడు రోజుల నుంచి వెయ్యి కోట్ల విలువగల కోకింగ్ కోల్‌ను గంగవరం పోర్టులోకి రాకుండా అదానీ కంపెనీ ఆపేసిందని, రూ.71 లక్షలు విశాఖ ప్లాంటు డేమరేజ్ కట్టిందని తెలిపారు. పోర్టులో ఉన్న కోల్‌ను కూడా కన్వేయర్ బెల్టు రిపేరు పేరుతో సరఫరా నిలిపేసిందని, పోర్టును అదానీ స్వాధీనం చేసుకున్న తరువాత రవాణా ఛార్జీలు విపరీతంగా పెంచిందని వివరించారు. రూ.51 కోట్ల బకాయి ఉన్నారనే నెపంతో ప్లాంటు ఉత్పత్తిని దెబ్బతీయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం, అదానీ కలిసి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. స్టీలు ప్లాంటు భూములు 1,100 ఎకరాలు అదానీ పోర్టుకు ప్రభుత్వం అప్పగించిందని, విశాఖకు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటపాడు మండలంలో పనికిరాని ప్రభుత్వ భూములు స్టీలుప్లాంటుకు ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి గంగవరం పోర్టులో ఉన్న 10.54 శాతం వాటాను మోడీ ఒత్తిడితో కారుచౌకగా పోర్టు యాజమాన్యానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బదిలీ చేశారని అన్నారు. ఇప్పటికీ పోర్టుకు స్టీలు ప్లాంటే నీటిని సరఫరా చేస్తోందని, అయినా ప్లాంటును దెబ్బతీసే విధంగా అదానీ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఉత్పత్తిని దెబ్బతీసి కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని, రెండున్నరేళ్ల నుంచి ఉత్పత్తిని 40 శాతం తగ్గించారని, ఫలితంగా ఏడాదికి రూ.3,900 కోట్లు ప్లాంటుకు నష్టాలు వచ్చాయని అన్నారు. ఇప్పుడు పోర్టును అడ్డుపెట్టుకుని ముడి సరుకు రాకుండా అడ్డుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2004లో సుదీర్ఘ పోరాటం తరువాత 590 మంది గంగవరం, దిమ్మపాలెం గ్రామాల నుండి నిర్వాసితులను యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులుగా తీసుకుందని, వారికి ఇప్పటికీ రూ.14 వేల జీతం ఇస్తున్నారని తెలిపారు. పర్మినెంటు చేయాలని 22 రోజుల నుండి పోరాడుతున్నా పోర్టు యాజమాన్యం గానీ, ప్రభుత్వం గానీ పట్టించుకోవడం లేదని అన్నారు. గత వారం నుండి స్టీలు ప్లాంటులో తీవ్ర పరిణామాలు చోటుచేసుకున్నాయని, రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమ దెబ్బతింటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తున్నట్లు నటిస్తోందని విమర్శించారు.

అదానీ కంపెనీతో మాట్లాడే ధైర్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. దీనిపై వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో గంగవరం పోర్టును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

మణిపాల్ హాస్పిటల్ రోబోటిక్ సెంటర్ ఆఫ్ ఎకులెన్స్ను ప్రారంభించిన గవర్నర్

నవతెలంగాణ : ఆంధ్రప్రదేశ్ వైద్య రంగానికి విశిష్ట సేవలందించిన మణిపాల్ హాస్పిటల్ విజయవాడ మరో సరికొత్త అధ్యాయానికి తెరతీసింది. 4వ తరానికి చెందిన డా. విన్సీ - రోబోను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈ రోబొ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్ర మంలో మణిపాల్ ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ డా. సుదర్శన్ బల్లాల్, మణిపాల్ హాస్పిటల్ విజయవాడ డైరెక్టర్ సుధాకర్ కంటిపూడి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ... వైద్య రంగంలో మరోకొత్త చరిత్రకు మణపాల్ హాస్పిటల్ తెరతీసిందని చెప్పారు. రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీతో ఆంధ్రప్రదేశ్ వైద్యరంగం మరో కీలక మైలురాయిని అందుకుందన్నారు. ఈ కార్య క్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. మణిపాల్ హాస్పిట ల్స్ వారు ప్రవేశపెట్టిన ఈ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ అడ్వాన్స్ మెంట్ అనేది ఏపీ ఆరోగ్య సంర క్షణ సాంకేతికతలో ఒక గొప్ప ముందడుగు అని స్పష్టం చేశారు. రోబోటిక్ సర్జరీతో రోగులకు కచితత్వం ఉంటుందన్నారు. దీంతో రోగులు త్వరగా కోలుకోవడం జరు గుతోందని పేర్కొన్నారు.

పడకేసిన సాగునీటి ప్రాజెక్టులు

- కాలువల నిర్వహణ కూడా చేయలేని ప్రభుత్వం :టిడిపి అధినేత చంద్రబాబు

అమరావతి : సాగునీటి రంగానికి సిఎం జగన్ తీరని ద్రోహం చేశారని, రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అటకెక్కించారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. సాగునీటి రంగం, ప్రాజెక్టుల నిర్మాణంపై సమాధానం చెప్పాలని, లేదంటే అధికారంలో కొనసాగే అర్హత లేదని అన్నారు. కోస్తాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుల వారీ టిడిపి, వైసిపి ప్రభుత్వాలు చేసిన ఖర్చులు, వాటి స్థితిగతుల గురించి వివరించారు. కోస్తాంధ్ర ప్రాజెక్టుల కోసం టిడిపి ప్రభుత్వం రూ.21,442 కోట్లు ఖర్చు చేసిందని, వైసిపి నాలుగేళ్లలో కేవలం రూ.4,375 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు. తాము 23 ప్రాజెక్టులు పూర్తిచేసి 32 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించామన్నారు. వైసిపి నాలుగేళ్లలో ఒక్క ప్రాజెక్టూ పూర్తిచేయలేదని విమర్శించారు. వంశధార ఫేజ్-2 నిర్మాణంపై గడువు పెంచడం, తేదీలు మార్చి ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిపాటి మిగిలిన తోటపల్లి బ్యారేజీ నిర్మాణ పనులను ప్రభుత్వం పూర్తిచేయలేపోయిందని, రూ.56 కోట్ల ప్రజల సొమ్మును నీళ్లపాలు చేసిందని విమర్శించారు. బిల్లులు నిలిపేయడంతో మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ ప్రాజెక్టు కాంట్రాక్టరు పనులు ఆపేసి వెళ్లిపోయారని తెలిపారు. తారకరామ తీర్థ సాగర్ రిజర్వాయరులో పెరిగిన పిచ్చిచెట్లను తొలగించలేకపోయారని, హిరమండల పనులను ఎప్పుడు పూర్తిచేస్తారో చెప్పలేని దుస్థితి నెలకొందని అన్నారు. పురుషోత్తమ పట్నం ప్రాజెక్టులో తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ట్రిబ్యునళ్ల ముందు నిలిపి ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. తాటిపూడి ఆయకట్టు పనులను నిలిపేసి తూర్పుగోదావరి జిల్లా రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర లిఫ్ట్ బిల్లులు ఇవ్వకుండా పనులు ఆపారని, చింతలపూడి లిఫ్ట్‌కు నిధులు లేవని భూసేకరణ నిలిపేశారని వివరించారు. పులిచింతల ప్రాజెక్టు గేట్లకు గ్రీజు కూడా రాయలేక గేట్లు కొట్టుకుపోయేలా ప్రభుత్వం చేసిందన్నారు. పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో ఒక టన్నెల్ తాము పూర్తిచేశామని, నీళ్లిచ్చే సమయానికి ఈ ప్రభుత్వం పనులన్నీ ఆపేసిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టులో తవ్విన మట్టిని శ్రీశైలం కొండల్లో పోస్తున్నారని, దీనివల్ల ప్రాజెక్టులో సిల్ట్ పెరిగి నష్టం ఎక్కువ జరుగుతుందని వివరించారు. గుండ్లకమ్మ రిజర్వాయరు నిర్వహణను పట్టించుకోకపోవడంతో గేట్లు కొట్టుకుపోయాయని, అడ్డగోలుగా ఇసుక తవ్వేయడంతో మొత్తం ప్రాజెక్టు ప్రమాదంలో పడే పరిస్థితి ఉందన్నారు. కృష్ణా డెల్టా ఆధునీకరణ ఆపేయడంతో ఇప్పటికీ లక్షల ఎకరాల్లో నీటి ఎద్దడి ఉందని, ప్రాజెక్టుల్లో గుర్రపుడెక్క తీయడం లేదని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రి సొంత నియోజకవర్గం సత్తెనపల్లిలో రైతులే చందాలు వేసుకుని కాలువలు బాగుచేసుకున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. గోదావరి డెల్టాలో గేట్లు సరిగ్గా లేవని, అన్నీ లీకవుతున్నాయని, కొన్ని గేట్లు తుప్పుపట్టాయని పేర్కొన్నారు. గోదావరి, కృష్ణా, పెన్నా ఫ్లడ్ నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంతో పంటపొలాలు నీళ్లపాలవుతున్నాయని అన్నారు. రాయలసీమకు 300 టిఎంసిలు తరలించే గొప్ప ప్రాజెక్టు గోదావరి-పెన్నా నదుల అనుసంధానాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పినట్లు ఐదు నెలల్లో ప్రాజెక్టులు పూర్తిచేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షలో కట్టుకథలు చెప్పారని విమర్శించారు. విశాఖపట్నం కేంద్రంగా నాలుగేళ్లలో రూ.40 వేలకోట్లు దోచుకున్నారని, వీటితో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తిచేసి మొత్తం భూములకు నీళ్లు ఇవ్వొచ్చని అన్నారు. తాము అధికారంలోకి వస్తే రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాజెక్టులకు నిర్దిష్ట గడువు విధించి పూర్తిచేస్తామని చెప్పారు.

సీనియర్ ఐపీఎస్‌ల నేతృత్వంలో

ఫ్లడ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు

- 2900 మందిని వరదల నుంచి కాపాడిన పోలీసులు
- 24 గంటల పాటు వరదలను సమీక్షిస్తున్నాం : డీజీపీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏర్పడ్డ భారీ వరదలను సమీక్షించి ప్రజలను రక్షించడానికి గానూ రాష్ట్ర స్థాయిలో ఫ్లడ్ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్టు డీజీపీ అంజనీ కుమార్ గురువారం తెలిపారు. ఈ మానిటరింగ్‌సెల్‌ను అదనపు డీజీలు శివధర్ రెడ్డి, సంజయ్ కుమార్ జైన్, విజయ్ కుమార్‌లు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు. గత 24 గంటల్లో ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు వరద ముంపు ప్రాంతాల నుంచి 2900 మందిని నీట మునగకుండా రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు ఆయన చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొరాంచ గ్రామం పూర్తిగా వరద నీటితో మునిగిపోవటంతో అక్కడి గ్రామస్తులను పూర్తిగా ఆ ప్రాంతం నుంచి సురక్షితంగా సహాయ శిబిరాలకు చేర్చామనీ, ఇందుకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లను కూడా ఉపయోగించామని అంజనీ కుమార్ వివరించారు. కాగా, రాగల 24 గంటల్లో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని వాతావరణ కేంద్రం తాజాగా హెచ్చరించిన నేపథ్యంలో అన్ని జిల్లాల ఎస్పీలు, నగర కమిషనర్లు మరింత జాగరూకతతో మెలగాలని ఆయన ఆదేశించారు. భద్రాచలం, ములుగు, అదిలాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వరద ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రదేశాలు, గ్రామాల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని రెండు రీజియన్ల ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి, షానావాజ్ ఖాసీం లు సేకరిస్తూ వరద బాధితులను ఆదుకోవటానికి తగిన చర్యలను చేపడుతున్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని మూసి పరివాహక ప్రాంతంలో సైతం పర్యవేక్షణాధికారుల సంఖ్యను పెంచి ముంపునకు గురయ్యే ప్రాంతం నుంచి ప్రజలను తరలిస్తున్నట్టు ఆయన వివరించారు. వరద ప్రాంతాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారీ కార్యాలయం నుంచి అందుతున్న ఆదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలంలో పెరుగుతున్న గోదావరి నీటి మట్టాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని ముంపునకు గురయ్యే ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనులను చేపట్టినట్టు చెప్పారు. కాగా, భారీ వర్షాల కారణంగా ప్రజలెవరు కూడా విద్యుత్ స్తంభాలను తాకటం కానీ, రోడ్లపై పడి ఉన్న వైర్లను కానీ తాకటం వంటివి చేయొద్దని డీజీపీ విజ్ఞప్తి చేశారు. ఉత్తర తెలంగాణలో విద్యుత్ స్తంభాలను తాకిన కారణంగా ఇద్దరు వ్యక్తులు ప్రాణాలను కోల్పోయారని ఆయన చెప్పారు.

అగ్నిమాపక శాఖ ఆధ్వర్యాన సహాయక చర్యల్లో 18 బోట్లు : డీజీ వై. నాగిరెడ్డి

భారీ వర్షాలతో ముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలను రక్షించటానికి గానూ ఉత్తర, దక్షిణ తెలంగాణా జిల్లాల్లో మొత్తం 18 పడవలు సహాయక చర్యలకు రంగంలోకి దిగి పని చేస్తున్నాయని రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీ) వై. నాగిరెడ్డి తెలిపారు. సుశిక్షితులైన క్రూ సిబ్బంది కూడా ముగ్గురు నుంచి నలుగురి వరకు ఈ పడవలలో పని చేస్తున్నారని చెప్పారు. అలాగే, వరదల్లో చిక్కుకొని కొట్టుకుపోయే బాధితులను కాపాడటానికి 148కి పైగా గత ఈతగాళ్లు కూడా ప్రమాద ప్రాంతాల్లో పని చేస్తున్నారని ఆయన తెలిపారు.